[illegible]
కృష్ణాజోరూపు వారి ఫోన్ నెం.74476

ఉదయం ...
304666
PUBLISHED SIMULTANEOUSLY FROM MADRAS & VIJAYAWADA

ఆంధ్రపత్రిక

విజయవాడ
మంగళవారం
1—10—1974
THE ANDHRA PATRIKA
Regd. H / VJ. NO. 49

FOUNDER: DESODHARAKA K. NAGESWARA RAO

సంపుటం : 61
సంచిక : 170
పుటలు : 4
వెల : 25 పైసలు

అమ్మకం
ప్రసాద్ మిల్టర్ ప్యాలెస్, సికింద్రాబాద్
[illegible]
రాయల్ ఆర్.సి.సి. రాయల్ ప్రెస్టిజ్ ఆర్.సి.సి. బిల్డింగ్ లు సొంత స్థలము మరియు ఆర్.సి.సి. 100 గజాల స్థలం 2 ఫ్లాట్ లు 2 ఎకరాలు స్థలములో 790 గజాల కమర్షియల్ సైట్ పక్క పెద్దమొత్తం సినిమా థియేటర్ అమ్మబడును. వివరములకు శ్రీ పి. శేషబాబు, సికింద్రాబాద్, (సయ్యా) దేవ్రాలు, రాజమహేంద్రవరం లాలా, కె.గో. జిల్లా వారిని సంప్రదించండి.

పంచాయతీరాజ్ సంస్థల ఎన్నికల పద్ధతి, పాలనా వ్యవస్థలో మార్పు : మంత్రి శ్రీ లక్ష్మణదాస్ వివరణ

"అప్పారావుకి ఏం వినయం వోయ్! చేతులు చివర్లు కట్టుకొని గవి వినర్తూ మాట్లాడ్డం!"
"బహుశా వాడిచేతికేవన్నా స్మగుల్డు వాచీ వీడన్నా ఉందేమో!"

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 30: పంచాయితీ సంస్థల ఎన్నికల పద్ధతిలోను, పరిపాలనా వ్యవస్థలోను మార్పులు చేయ తమ వాళ్ళే ఆ సంస్థలకు ఎన్నికలు జరుపుతామని పంచాయితీరాజ్ శాఖ మంత్రి శ్రీ లుకలాపు లక్ష్మణదాస్ నేటి సచివాలయంతో విలేకరులతో మాట్లాడుతూ తెలియజేశారు.

పంచాయితీరాజ్ సంస్థల ఎన్నికలు 1975 జూన్ నాటికి జరగవలసి ఉన్నవి. వెంగళరావు సంఘం, నరసింహారావు సంఘం సిఫారసులు అమలుపరిచి, జిల్లాపరిషత్తులు, పంచాయతీ సమితులు చట్టాన్ని సవరించి జిల్లా పరిషత్ సమావేశంలో ప్రవేశపెట్టనున్నట్లు మంత్రి వివరించారు.

శ్రీ ఎం.టి. రాజు సంఘం సిఫారసులపై ఏర్పడిన జిల్లా అభివృద్ధి మండలులు రద్దు అయినట్లు మంత్రి ప్రకటించారు. ఆ మండలుల వల్ల, జిల్లా కలెక్టర్లు, రెవెన్యూ అధికారుల అధికారాలు హెచ్చి, వారు ప్రజల నుండి ఎన్నికైన పంచాయితీరాజ్ ప్రతినిధులపై నవారి చేస్తున్నారని, అంటువల్ల, ప్రజలలో పంచాయితీ సంస్థలలో విశ్వాసం పోతుందని మంత్రి అన్నారు. అభివృద్ధి మండలుల అధికారాలను గ్రామీణ జిల్లాపరిషత్తు, ఒకటవ స్థాయిగా గుర్తించి నాణ్యతకు, అధ్యక్షుడు శ్రీ ఎం.టి.రాజుకే నిస్తు చెప్పారు.

74—75 లో రు. 300 కోట్లు మేరకు చక్కెర ఎగుమతి జరుగవచ్చునని, పంచదార ఎగుమతులలో ఇది రికార్డు కాగలదని కూడా చెప్పారు.

74—75 లో ఎగుమతుల విలువ రు. 525 కోట్లు కాగలదని, గత ఏడాది కన్నా ఎగుమతుల అభివృద్ధి రేటు 93 శాతం అని ఆయన చెప్పారు.

74-75లో రు. 525 కోట్లు మేరకు బారత్‌నుంచి ఎగుమతులు

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 : వచ్చే మూడేళ్ళ దేశానికు ప్రభుత్వ వాణిజ్యసంస్థ వర్తమాన సంవత్సరంలో చేసే ఎగుమతులు బాగా అధికం కాగలవని భావిస్తున్నారు.

నూనెను ఉత్పత్తిచేసే ఈ దేశానికు ఈ ఏడాది ఎగుమతుల విలువ రు. 100 కోట్లు దాటగలదని వాణిజ్యసంస్థ అధ్యక్షుడు శ్రీ ఎం.టి.రాజుకే నిన్న చెప్పారు.

74—75 లో రు. 300 కోట్లు మేరకు చక్కెర ఎగుమతి జరుగవచ్చునని, పంచదార ఎగుమతులలో ఇది రికార్డు కాగలదని కూడా చెప్పారు.

74—75 లో ఎగుమతుల విలువ రు. 525 కోట్లు కాగలదని, గత ఏడాది కన్నా ఎగుమతుల అభివృద్ధి రేటు 93 శాతం అని ఆయన చెప్పారు.

ఫోర్డ్‌పై కాస్ట్రో విమర్శ

హవానా, సెప్టెంబరు 30 : లాటిన్ అమెరికాలో అమెరికా దోపిడీకి, అధ్యక్షుడు పెర్డినాండ్ మార్కోస్ ప్రధానమంత్రి శ్రీ సైగాన్ కాస్ట్రో తీవ్రంగా విమర్శిస్తూ, అమెరికాకు వ్యతిరేకంగా చమురు ఉత్పత్తి దేశాలు పిలుపునిచ్చాయి అన్నారు.

చిలీ అధ్యక్షుడు సాల్వాడార్ అలెండీమృతిలో అమెరికన్ కేంద్ర గూఢచారి సంస్థ హస్తం వున్నదని కూడా శ్రీ కాస్ట్రో ఆరోపించారు.

వర్ధమాన దేశాల క్లిష్టస్థితి : సంపన్న దేశాలు కొంతత్యాగంచూపాలనిమక్ నామరా విజ్ఞప్తి

వాషింగ్టన్, సెప్టెంబరు 30: ప్రపంచ ఆర్థిక రంగంలో కలతలరిగించే మార్పులు జరిగినప్పటికీ, అభివృద్ధి కృషి అవసరం తగ్గలేదనీ, పైగా ఈ కృషిని శీఘ్రతరం చేయవలసిన అవసరం ఏర్పడిందని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు శ్రీ రాబర్ట్ మక్‌నామరా నేడిక్కడ చెప్పారు. ప్రపంచ బ్యాంకులో 125 దేశాలకు సభ్యత్వంఉంది.

ప్రపంచ బ్యాంకు, అంతర్జాతీయ ద్రవ్య నిధి గవర్నర్ల మండలుల వార్షిక సమావేశంలో శ్రీ మక్‌నామరా మాట్లాడుతూ కటిక దారిద్ర్యంలో కృంగి పోతున్న పండ కోట్ల నుండి ప్రజలను కాపాడడానికిగాను, తమ అత్యున్నత జీవితప్రమాణాలను కొంత తగ్గించుకొని, అభివృద్ధి సహాయాన్ని అధికం చేయవలసిందిగా సంపన్నదేశాలకు విజ్ఞప్తి చేశారు.

బ్యాంకులో సభ్యత్వం గల అతి పేద దేశాలలోని ప్రజల కోరికలకు ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన ద్రవ్యోల్బణం, పెట్రోలియం మొదలైన వస్తువుల ధరల పెరుగుదల, ఆ దేశాల ఎగుమతులకు గిరాకీ లేకపోవడం, ద్రవ్యోల్బణం వల్ల అభివృద్ధి సహాయం నిజపడ్డిన విలువ తగ్గిపోవడం ఆశనిపాతంగా ఉన్నాయని శ్రీమక్‌నామరా హెచ్చరించారు. ఈ పేదదేశాలలో భారతదేశం, బంగ్లాదేశ్, శ్రీలంక కూడా ఉన్నాయి. ఈపేదదేశాలలోని ప్రజల సాలీనా వ్యక్తిగత ఆదాయం 200 డాలర్లు కూడాలేదనీ, ఈదేశాలకు ఈ దశాబ్ది మిగిలినకాలానికి సాలీనా 300 కోట్లనుంచి 400 కోట్ల డాలర్లమేరకు రాయితీలతో అదనపుసహాయం అవసరమనీ అయన చెప్పారు.

భారతదేశానికి అదనంగా 140 కోట్ల డాలర్లు సహాయం కావాలంటూ, దీనిలో నూనెలదిగుమతి ధర పెరుగుదలవల్ల 80 కోట్లు, ఎరువులకు 50 కోట్లు, ఆహార ధాన్యాలకు 10 కోట్ల డాలర్లు అవసరమని శ్రీ మక్‌నామరా వివరించారు.

పై వస్తువుల దిగుమతికి శ్రీలంకకు 24 కోట్ల డాలర్లు, బంగ్లాదేశ్‌కు 17 కోట్ల డాలర్లు మేరకు విదేశీమారకద్రవ్యం అదనంగా కావలసి ఉన్నదన్నారు.

నూనె ధరల పెరుగుదల వల్ల భారత దేశానికి ఖర్చయ్యే 80 కోట్ల డాలర్లు, భారతదేశ విదేశ మారకద్రవ్యం పూర్తి నిల్వలలో నూడింట రెండు వంతులకు సమానమని శ్రీ మక్‌నామరా వివరించారు. తేయాకు ధరలలో నిలకడ లేకపోవడం వల్ల శ్రీలంక వ్యాపారం చాలా కాలంగా దెబ్బతింటోంది. బంగ్లాదేశ్ పటిష్టమైన అభివృద్ధి కార్యక్రమాన్ని ఇంకా అమలు చేయలేకపోతోంది, ఈ కార్యక్రమం అమలుకు ఆ దేశం దిగుమతులను బాగా అధికం చేసికోవలసి ఉంది.

తమ ఆధీనంలోలేని బాహ్య ఆర్థిక శక్తుల చేతులలో చిక్కుకుపోవడం వల్లను, వరదలు, దుర్భిక్షాలకు లోనుకావడం వల్లను ఈ పేద దేశాలలో వ్యక్తిగత ఆదాయం పెరుగుదల రేటు 0.4 శాతం తగ్గి సూచనలు ఉన్నాయనీ, ఈ పరిస్థితి నుంచి ఈ దేశాలను కాపాడి, ఈ దేశాలలో జాతీయాదాయం కనీసం రెండు శాతం పెరిగేటట్లు చూడవలసి ఉన్నదని శ్రీ మక్ నామరా హెచ్చరించారు.

వర్ధమాన దేశాలలో పరిస్థితి మెరుగుగా ఉన్న దేశాలు సగటున 4 శాతం అభివృద్ధి రేటును, పేద దేశాలు 2.1 శాతం అభివృద్ధి రేటును సాధించాలంటే, వర్ధమాన దేశాల పెట్టుబడి అవసరాలు 1973 లో రెండువేల కోట్ల డాలర్ల నుంచి 1980 నాటికి 5300 కోట్ల డాలర్లకు పెరగగలవని ప్రపంచ బ్యాంకు అధ్యక్షుడు అంచనావేశారు. ఈఅదనపు అర్థిక సహాయంవల్ల యదార్థ రాబడి 2 శాతం మాత్రం పెరుగగలదన్నారు.

అదనపు విదేశీ సహాయంలో మూడింట రెండు వంతుల సొమ్ము, వర్ధమాన దేశాలు దిగుమతి చేసికొనే వస్తువుల అధిక ధరలను చెల్లించడానికి మాత్రం సరిపోతుందన్నారు. ప్రస్తుత దోరణులనుబట్టి చూస్తే బ్యాంకు అధికారికంగా ఇచ్చే సహాయం ఇంకా తగ్గుతూనే ఉంటుందనీ. రాయితీపై ఇస్తున్న సహాయం విలువను మింగివేస్తున్నద్రవ్యోల్బణంఫలితాలను సరిదిద్దడానికయినా సరిపోదనీ శ్రీమక్ నామరా అన్నారు. ఆధికారికంగా చేసే సహాయంక్రింద బ్యాంకుకు అందిన మొత్తం నిర్ణయించిన లక్ష్యంలో నలభై శాతంమాత్రమేనని కూడా ఆయన వెల్లడించారు.

ఇటీవలి ఆర్థిక పరిణామాల వల్ల బాగా దెబ్బతిన్న దేశాలకు అధిక సహాయంచేసే పద్ధతిలో అంతర్జాతీయ అభివృద్ధి సహాయం క్రింద కేటాయింపులు జరుగుతున్నట్లు కూడా ఆయన తెలిపారు. ఈ దేశాలలో స్వయపోషణం అభివృద్ధికి — ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో ఉత్పత్తి అభివృద్ధికి — ఈ సహాయం క్రింద ప్రాధాన్యం ఉంటుందన్నారు.

పేద వర్గాలకు ఉపాధి అవకాశాలు కల్పించే ఒటట్లు వ్యవసాయోత్పత్తి పెరుగుదల వ్యూహాన్ని రూపొందించవలసిందని వర్ధమాన దేశాలకు శ్రీ మక్‌నామరా విజ్ఞప్తి చేశారు. సన్నకారు రైతులకు, భూమిలేని పేదవారికి ప్రయోజనం కలిగించే గ్రామీణ అభివృద్ధి కార్యక్రమాలకు మట్టతు ఇవ్వగలమని శ్రీ మక్‌నామరా ప్రకటిస్తూ, ఆహార ధాన్యాలఉత్పత్తిని గణనీయంగా అధికం చేయాలని వర్ధమానదేశాలను కోరారు.

వచ్చే ఆయిదేళ్లలో (1975—79) బ్యాంకుదేశాలు జుణంయిచ్చే కార్యక్రమాన్ని ప్రస్తావించి ఈ మొత్తం 3600 కోట్ల డాలర్లుగా ఉండగల దన్నారు. అంత క్రితం ఐదేళ్ల 70—74 మధ్య 1600 కోట్ల డాలర్లు జుణాలు ఇచ్చారు. 1975 ఆర్థిక సంవత్సరంలో 550 కోట్ల డాలర్లు జుణం ఇవ్వాలని బ్యాంకు డైరెక్టర్ల బోర్డు ఆలోచిస్తోందని తెలిపారు.

అంతర్జాతీయ ప్రాచీన భాషా అధ్యయన కేంద్రం: హైదరాబాద్‌లో పైనెలలోఏర్పాటు

హైదరాబాదు, సెప్టెంబరు 30 : ప్రాచీన భాషలలో అంతర్జాతీయ అధ్యయన కేంద్రాన్ని లక్నోబరు 6 నుండి హైదరాబాద్‌లో ప్రారంభించబోతున్నారు. ప్రాచీన భాషల పట్టభద్రుల సమావేశం సమయంలో యీ కేంద్రానికి ప్రారంభోత్సవం జరుగుతుంది.

ప్రాచీన భాషల పట్టభద్రుల సమావేశానికి రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు, ప్రారంభోత్సవం చేస్తారు. సమావేశానికి విద్యామంత్రి శ్రీ ఎం. వి. కృష్ణరావు అధ్యక్షత వహిస్తారు.

రాష్ట్రం నలుమూలల నుండి సుమారు 350 మంది ప్రతినిధులు యీ సమావేశంలో పాల్గొంటారు.

అంతర్జాతీయ ప్రాచీన భాషల అధ్యయన కేంద్రంలో పరిశీలన, తర్జుమా, పాట్యగ్రంథాల తయారీ, పరిశోధన అంశాల సమీకరణ మొదలైన కార్యక్రమాలను చేపడతారు.

—:o:—

మద్రాసు, సెప్టెంబరు 30 : తమిళనాడు పబ్లిక్ వర్క్స్ శాఖ మంత్రి శ్రీ పి. యు. షణ్ముగం నేడు కవులాలంపూర్ మీదుగా ఉపవ్ వెళ్లడానికి బదులుదేరి వెళ్లారు.

క్షమాభిక్ష వదులుకోడానికి నిక్సన్ సంసిద్ధత

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: వాటర్‌గేట్ సంక్షోభానికి సంబంధించిన నేరాలన్నింటినుంచి విముక్తుడ్ని చేస్తూ, అధ్యక్షుడు ఫోర్డ్ తనకు ప్రకటించిన క్షమాభిక్షను తిరిగి యిచ్చివేయడానికి మాజీ అధ్యక్షుడు నిక్సన్ సంసిద్ధత తెలిపారని న్యూస్ పత్రిక తెలిపింది.

రెండు వారాల క్రితం నిక్సన్ పార్డ్‌ను పెలిపోస్ చేసి ఈ విషయం తెలిపారని దాని పార్డ్ దానికి నిరాకరించారని ఆ పత్రిక తెలిపింది.

తనకు క్షమాభిక్ష ప్రసాదించబడిన లోబడగ జీ నిజంగా అత్యంత అవమానకరమైన రీతిలోనా నిక్సన్ తన భార్యకు చెప్పారని, వారి కుమార్తె జూలీ ఐసెన్‌హోవర్ చెప్పినట్లు 'న్యూస్ వీక్' పత్రిక వ్రాసింది.

—:o:—

శ్రీ ఆసిఫ్‌పాషాకు విజయవాడ ఆర్యవైశ్య యువజనకాంగ్రెస్ సన్మానం

విజయవాడ, సెప్టెంబరు 30 : న్యాయశాఖ మంత్రి శ్రీ ఆసిఫ్‌పాషాకు విజయవాడ ఆర్యవైశ్యయువజన కాంగ్రెసువారు నేటి ఉదయం సన్మానం చేశారు. శాసన సభ్యులు డా. దమ్మాలపాటి రామారావు అధ్యక్షత వహించారు. శ్రీ వి. పుల్లారావు స్వాగతం పలికారు. శ్రీ కనిగిచర్ల మల్లేశ్వరరావు సన్మాన పత్రం సమర్పించారు. వివిధ సంస్థల తరపున, అతిథేయం సంఘ సభ్యుల మంత్రి శ్రీ పాషాకు పూలమాలలు వేశారు. శ్రీ మాణేటి ప్రభాకరరావు సంఘం తరపున సూచన పత్రాలు బహూకరించారు.

శ్రీ ఆసిఫ్‌పాషను అభినందిస్తూ విద్యాశాఖమంత్రి శ్రీ మండలి వెంకటకృష్ణారావు, డా. దమ్మాలపాటి రామారావు ప్రసంగించారు. తమకు జరిగిన సన్మానానికి మంత్రి శ్రీ పాషా ఉచితరీతిని సమాధానం చెప్పారు.

శ్రీయుతులు కమ్మిలి అప్పారావు ఎం. ఎల్. సీ., నాగర్‌జీగ్ ఎం. ఎల్. ఎ., చదలవాడ వెంకట్రావు, పచ్చిపులుసు సుబ్బారావు, వై. వి. రాఘవరావునాయుడు, కె. ఎల్. నారాయణరావు ప్రభృతులు వేదిక నలంకరించారు.

సచివాలయం ఎదుట ఉపాధ్యాయుల ధార్నా

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 30 : ఉపాధ్యాయులతో సహా సుమారు 150 మంది ఉపాధ్యాయులు నేడు సచివాలయం ఎదుట ధార్నా జరిపారు. రాష్ట్ర ఉపాధ్యాయుల సంఘం ఏర్పాటు చేసిన యీ ధార్నా కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు శ్రీ శ్యామసుందరరావు ప్రారంభోత్సవం చేశారు.

అనేక సంవత్సరాలుగా ప్రభుత్వం పరిశీలనలో వున్న ఉపాధ్యాయుల సమస్యల సత్వర పరిష్కారం కోసరం యిట్టి ధార్నా కార్యక్రమాలు సమితి, తాలూకా, జిల్లా స్థాయిలలో జరిగినట్లు యిచ్చటకు వార్తలు అందాయి.

నేటి కార్యక్రమంలో సంఘం ప్రధానకార్యదర్శి శ్రీ జి. బాలస్వామి, సోరాట సంఘం సమావేశకర్త శ్రీ డి. వి. కె. రెడ్డి, శ్రీ నాయక్, శ్రీ సత్యనారాయణముదిరాజు, శ్రీమతి కవితా దేవసత్సేనా ప్రభృతులు ప్రసంగించారు.

—:o:—

పిడుగుపాటుకు ఇద్దరి మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 30: వరంగల్ జిల్లాలోని ముల్లంపేట గ్రామంలో పొలాలలో పిడుగుపడటం చేత సెప్టెంబరు 28వ తేదీన 70 సంవత్సరాల వృద్ధురాలు కాడాలమ్మ, ఆమె మనుమరాలు కుముమ్మ (18 సం.లు) మరణించారు.

సంజయ్ గాంధి వివాహం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 : ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి చిన్న కుమారుడయిన సంజయ్ గాంధికి, ఢిల్లీయువతి మేనకా ఆనంద్‌కు నిన్న సాయంకాలం ఒక మిత్రుని నివాసంలో నిరాడంబరంగా వివాహం జరిగింది. వరుని తరపున ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి, అన్న రాజీవ్ ఆదిదంపతులు, శ్రీయుతులు మేనకా పెద్ద కుటుంబీకులు, శ్రీమతి మోనియా రాజీవ్, మరో 15 మంది వివాహానికి హాజరయినారు. వధువు తరపున కూడా ఇదే సంఖ్యలో హాజరయినారు. పౌర వివాహాల చట్టం క్రింద ఈ వివాహం జరిగింది. రిజిస్ట్రార్ సమక్షంలో వివాహ పత్రాలపై సాక్షులుగా శ్రీమతి ఇందిరాగాంధి శ్రీమతి తర్లోక్‌సింగ్ ఆనంద్ (వధువుతల్లి) శ్రీ మహ్మద్ యూనస్ (ప్రధాని కుటుంబ మిత్రుడు) సంతకాలు చేశారు. వరుడు సంజయ్ తెల్లటిఖాదీ షేర్వాణిని పైజామాను ధరించగా వధువు మేనక లేతగులాబీరంగు ఖాదీదుస్తు ధరించింది. వరుడు వధువుకు బంగారపు టుంగరాన్ని బహూకరించాడు. ఆ తర్వాత ప్రధాని నివాసంవద్ద వధూవరులకు హారతి యిచ్చారు. వధువు పాదాలను పాలతో కడిగిన పిమ్మట యూనస్ దంపతులు గృహప్రవేశం జరిపారు.

కొండ చెరియ విరిగిపడి 90 మంది దుర్మరణం

మెడెల్లిన్ (కొలంబియాట), సెప్టెంబరు 30 : మధ్యకొలంబియాలోని ఈ పారిశ్రామిక పట్టణం పాలిమేర్లలో ఒక కొండచరియ విరిగిపడి నిన్న 90 మంది దాకా మరణించినట్లు పోలీసులు చెప్పారు.

పట్టణంలోను, రాళ్ళబయగున కూరుకుపోయిన 11 మంది భవనిక దేహాలను వెలికి తీసినట్లు ఒక ప్రతినిధి చెప్పారు. ఇంకా 80 మంది ఈ ప్రమాదంలో చిక్కుకుని మరణించినట్లు తాము భావిస్తున్నామని అయన తెలిపారు.

శాంటోడోమింగో సరిహద్దు ప్రాంతంపై 208 మీటర్ల పొడవుగల కొండచరియ విరిగిపడి 30 ఇళ్ళు దగ్ధమయ్యాయని చాలా మంది గాయపడ్డారని, శిథిలాలలో కూరుకుపోయినవారిని బయటికి తీయడానికి తాము ప్రయత్నిస్తున్నామని ఆ ప్రతినిధి చెప్పారు.

లారీ ప్రమాదంలో ఒక వ్యక్తి మృతి

గన్నవరం, సెప్టెంబరు 30: ధవళేశ్వరం నుంచి హైదరాబాదు వెడుతున్న లారీ ఒకటి నే డిక్కడ ముందువైపుగల చక్రం వూడిపోయి కుడివైపుకి పడిపోయింది. లారీపై ఉన్న ఒక వ్యక్తి సామానుక్రిందపడి అక్కడికక్కడే మరణించాడు. వూడిపోయిన చక్రం రిక్షాడి ఢీకొని రిక్షాలోని వ్యక్తులకు స్వల్ప గాయాలు అగాయి. లారీ డ్రైవరును పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేస్తున్నారు. (స్వ. వి.)

వరంగల్ జిల్లాలో ఇద్దరి పసివారి దారుణ హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 30: నిజామాబాద్ జిల్లాలోని ముడ్‌కుల్ గ్రామంలో ఈ నెల 26వ తేదీన యిద్దరు పసిపిల్లలను దారుణంగా ఎవరో హత్యచేసిన ఉదంతం తెలియవచ్చింది.

సెప్టెంబరు 26వ తేదీన ఉదయం పది గంటలకు కుమ్మరివీరంగారావు 10 సంవత్సరాల వయస్సు గల కుమారుడు, అయిదు సంవత్సరాల కుమార్తెను నరసన్న తమ పొలాలను చూడడానికి వెళ్లారు. అయితేవారు తిరిగి గ్రామం చేరలేదు.

వారికోసం వెతకగా పసిపాపి మృతదేహం ఒక బావిలో తేలుతూ కనిపించింది. ఆ పక్కనే గల పచ్చిక బీళ్ళలో బాలిక మృతదేహం కనిపించింది. బాలిక కొంగు ఆమె గొంతుకు బిగించి ఉండటం కనిపించింది. ఆ పిల్లమెడలో ఉండవలసిన 50 రూపాయల కిమ్మతు చేసే వెండి గొలుసు కనిపించలేదు. బీడ్‌గాల్ పోలీసు స్టేషనుకు జరిగిన హత్యకేసును నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

—:o:—

కొత్త పార్టీకి ప్రజాపార్టీ చేయూత

రాజమండ్రి, సెప్టెంబరు 30 : భారతీయ లోక్‌దళ్‌వారు నిర్వహించే అన్ని అభ్యుదయకర ఉద్యమాలలోను చేతులు కలపడానికి ప్రజాపార్టీ కార్యవర్గంవారు నిర్ణయించారు. కొత్త పార్టీతో విలీనం కావడంకన్నా సహకరించడం బాగుంటుందన్నారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం అధ్యక్షత వహించారు.

గ్రామాలలో కంట్రోలు రేటుకు కిరోసిన్ అందజేయాలని కోరారు. (స్వ.వి.)

పోర్చుగల్‌లో మాజీ రాజకీయ నాయకులు, సైనికాధికార్లు సహా 200 మంది అరెస్టు

లిస్బన్, సెప్టెంబరు 30 : లిస్బన్ పట్టణంచుట్టూ ఉన్న చెక్‌పోస్టులను పోర్చుగీస్ సైనికదళం నిన్న స్వాధీనం చేసుకుని, సంఘవిద్రోహశక్తుల చర్యలను అణచి వేయడానికి కృతనిశ్చయంతో ఉన్నట్లు హెచ్చరించింది.

ఈ చెక్ పోస్టులు ఇంతవరకు అతివాద వర్గానికి చెందిన పౌర అధికారుల చేతులలో ఉన్నారనీ, పోర్చుగల్ అధ్యక్షుడు అంటోనియోడిస్పినోలాను పదవుతుగా లిస్బన్‌లో నిన్న జరగవలసిన సభలో పాల్గొనడానికి వస్తున్న కార్లను యీ ఉద్యోగులు ఆపుచేశారని యీ ప్రకటనలో పేర్కొన్నారు. అయితే జనరల్ స్పినోలా తమ ప్రభుత్వంలోని సభ్యుల ఒత్తిడిపై ఆఖరు క్షణంలో ఈ సభను రద్దుచేశారు. అనంతరం ప్రముఖ మాజీ రాజకీయ నాయకులు, సైనికాధికారులుసహా 200 మందికి పైగా మితవాద వర్గంవారిని సైనిక దళాలు అరెస్టు చేశాయి.

అంతర్యుద్ధ నివారణకు పోర్చుగల్ ప్రధాని విజ్ఞప్తి

లిస్బన్, సెప్టెంబరు 30 : ఎట్టి పరిస్థితులలోనైనా అంతర్యుద్ధాన్ని నివారించవలసిందిగా పోర్చుగల్ ప్రజలకు వాయువుక్ష ప్రధానమంత్రి వాస్కోగాన్‌కల్వస్ నేడు విజ్ఞప్తి చేశారు.

ఏప్రిల్ తిరుగుబాటును సాగించిన సైనిక అధికారులు తలపెట్టిన కార్యక్రమము కొనసాగించాలని ప్రభుత్వము కృతనిశ్చయంతో ఉన్నదని, ఆయన జాతిని ఉద్దేశించి రేడియోలో ప్రసంగిస్తూ పేర్కొన్నారు.

తిరుగుబాటు ఆనంతరం సైనిక దళాల ఉద్యమం సాగించిన లిసరులు, ముఖ్యంగా ఆఫ్రికాలోని పోర్చుగీసు వలస ప్రాంతాల విముక్తిని ఆయన సమర్థించారు.

"ఈ దళాలో ప్రతీపశక్తులు మాపై దాడికి యత్నిస్తున్నాయి. కాని పోర్చుగీస్ ప్రజలు, సాయుధ దళాలు అప్రమత్తంగా ఉన్నాయి" అని ఆయన అన్నారు.

—:o:—

కన్యాకుమారిలో సముద్రతీరం కోత

నాగర్‌కోయిల్, సెప్టెంబరు 30 : కన్యాకుమారిజిల్లా కోస్తా ప్రాంతంలో సముద్రం కోతవలన 25 ఇండ్లు కొట్టుకుపోయినవనీ, మరి 40 దెబ్బతిన్నాయనీ వార్తలువచ్చాయి.

స్పినోలా రాజీనామా

లిస్బన్, సెప్టెంబరు 30 : జనరల్ ఆంటోనియో డి స్పినోలా తాను పోర్చుగల్ అధ్యక్ష పదవికి రాజీనామా చేసినట్లు ప్రకటించారు.

తమిళనాడు ఆర్ ఎస్.ఎస్. నాయకుని అరెస్టు

పాట్నా, సెప్టెంబరు 30 : తమిళనాడు ఆర్.ఎస్.ఎస్. నాయకుడు శ్రీ గోవిందాచారిని నేడు బీహార్ పోలీసులు యిచ్చట అరెస్టు చేశారు.

మలబార్ కోస్తాలో దొంగ రవాణా నిరోధచర్యల ఉధృతి

కోజికోడ్, సెప్టెంబరు 30: కేంద్ర ఆర్థిక శాఖ సహాయమంత్రి శ్రీ కె.ఆర్. గనేష్ ఆక్టోబరు 2వ కస్టమ్స్, పోలీసు, ఆదాయం పన్ను శాఖల వున్నతాధికారులతో చర్చలు జరిపిన అనంతరం మలబార్ కోస్తాలో దొంగ రవాణా వ్యతిరేక చర్యలను మరింత విస్తృతం చేస్తారు.

దొంగ రవాణాదారులను పట్టుకొనే వివిధ శాఖల మధ్య సమన్వయ సాధనకు సంబంధించిన కార్యక్రమాలను ఈ పున్నత స్థాయి సమావేశంలో రూపొందించగలరని అధికార వర్గాల ద్వారా తెలుస్తున్నది.

నిన్న ఇక్కడకు వచ్చిన పోలీస్ ఇన్‌స్పెక్టరు జనరల్ శ్రీ వి.ఎస్. రాజన్ దొంగరవాణా దారులను పట్టుకొనే చర్యలను గురించి సీనియర్ పోలీస్ అధికారులతో చర్చలు జరిపారు. ఈ సందర్భంగా కేరళలో ఇంత వరకు 9 మంది మాత్రమే అరెస్ట్ అయ్యారు. దొంగ రవాణా కార్యకలాపాలతో సంబంధం గల పలువురు ప్రముఖ వ్యక్తులు అజ్ఞాతంలోకి వెళ్లిపోయినట్లు తెలుస్తున్నది. వీరు పరారీలో వున్నటు ప్రకటించి వీరి అరెస్ట్‌కు ఉత్తర్వులు జారీ చేసే విషయం అధికారులు పరిశీలిస్తున్నారు.

కేరళలో రెండవ పెద్ద దొంగ రవాణా దారుగా అభివర్ణించబడుతున్న కర్ణాటా అబ్దుల్ ఖాదర్ పాజి మలప్పురం జిల్లాలో ఎక్కడో దాక్కుని వున్నటు వార్తలు రావడంతో పోలీసులు ఆ ప్రాంతం అంతా గాలిస్తున్నారు.

దొంగ రవాణా నిరోధక చర్యలు ప్రారంభం అయిన తరువాత మలబార్ కోస్తాలో దొంగ వస్తువులేమీ దిగలేదని, లోగడ పట్టిన వస్తువుల పంపిణీ నిరోధానికి ప్రత్యేక కస్టమ్స్ విభాగంవారు చర్యలు తీసుకున్నారని అధికారవర్గాల వారు చెప్పారు.

కాన్పూర్‌లో ముగ్గురు దొంగ రవాణాదార్ల ఆస్తుల జప్తు

కాన్పూర్, సెప్టెంబరు 30 : మొన్న అరెస్ట్ కాకుండా తప్పించుకున్న ముగ్గురు దొంగ రవాణాదారులుగా పేర్కొనబడుతున్న వారి ఆస్తులను పోలీసులు జప్తు చేసినట్లు ఇక్కడ అధికారయుతంగా ప్రకటించబడింది.

వీరి పేర్లు మహమ్మద్ సాని అనే బాబు భాయ్, వీరేంద్రకుమార్, సీతారాందాల్. పోలీసులు మొన్న అంతరంగిక భద్రతా చట్టం కింద నలుగురిని అరెస్ట్ చేశారు.

—:o:—

వాషింగ్టన్, సెప్టెంబరు 30 : మొన్న శస్త్ర చికిత్స చేయించుకున్న అమెరికా అధ్యక్షుని సతీమణి శ్రీమతి బెట్టీ ఫోర్డ్ పరిస్థితి సంతృప్తికరంగా ఉన్నదని ఆమె క్రమంగా కోలుకుంటున్నారని అస్పత్రి అధికార్లు తెలియ జేశారు.

విశాఖనౌకానిర్మాణ కేంద్రానికి రు. 53 లక్షల నికర లాభం

("స్వతీయ విలేఖరి")

విశాఖపట్నం, సెప్టెంబరు 30 : విశాఖపట్నంలోని హిందుస్థాన్ నౌకానిర్మాణసంస్థకు 1973—74 సంవత్సరంలో రు. 53 లక్షల నికరలాభం వచ్చింది. ఉత్పత్తి కూడా ఈ సంవత్సరం గణనీయంగా పెరిగింది. 1972—73 సంవత్సరంలో రూ. 12 కోట్ల 76 లక్షలు ఉత్పత్తి విలువఉండగా 1973—74 సంవత్సరంలో ఈ ఉత్పత్తి విలువ రూ. 15 కోట్ల 22 లక్షలకి పెరిగింది. అయితే 1972—73 లో ఉత్పత్తి విలువ రూ. 12 కోట్ల 76 లక్షలు మాత్రమే వున్నా, నికలలాభం మాత్రం రూ. 64లక్షలు వచ్చింది. ఉత్పత్తి గణనీయంగా పెరిగినా నికరలాభం తగ్గడానికి గల ముఖ్యకారణం తెలియజేస్తూ "క్రిందటి సంవత్సరం వున్న ధరలను ఆధారంగా ఈ సంవత్సరం ఉత్పత్తి చేయడం వలన లాభం తగ్గింది" అని నౌకా నిర్మాణ కేంద్రం అధ్యక్షులు శ్రీ ఎస్. బాలకృష్ణప్పెట్టి తెలియ చేశారు.

ఈ సంవత్సరం నౌకానిర్మాణ కేంద్రం లో 41,722 (41,722) టన్నులు బరువుగల 3 నౌకలు నిర్మించారు. ఇది షిప్ యార్డుకి అత్యధిక వార్షిక ఉత్పత్తిగా పరిగణించాలి. ఇదివరకు ఏ ఒక్క సంవత్సరంలోనూ ఇంత ఉత్పత్తి జరుగలేదు. ఈ నౌకానిర్మాణ కార్యక్రమానికి 1973—74 లో11280 (11290) మెట్రిక్ టన్నుల ఉక్కు వాడబడింది. క్రితం సంవత్సరం 8,255 (8,255) మె. టన్నులు మాత్రమే వాడారు. కార్మిక బలగం పెరగకుండానే ఈ ఉత్పత్తి పెరుగుదలని సాధించడం ఈ సంవత్సరం చెప్పుకోదగిన విషయం.

ఇంతేకాదు, నౌకానిర్మాణానికి పైదేశాల నుంచి దిగుమతి చేసుకోవల

గంటల పంచాంగం

శ్రీ ఆనందనామ సం. నిజభాద్రపద శు. పూర్ణిమ

1974 వ సం. అక్టోబరు 1 మంగళవారం
మంగ : శు. పూర్ణిమ : వ. 4.08, ఉత్తరాభాద్ర : రా. 8.33, శేష వర్జ్యం : ఉ 6.48 వరకు.

1974 వ సం. అక్టోబరు 2 బుధవారం
బుధ : బ. పాడ్యమి : వ. 4.59, రేవతి : రా. 9.56, వర్జ్యం : ఉ. 9.14 మొదలు 10.56 వరకు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 — 1972)

ఆంధ్రపత్రిక

ఒరులేయవి యొనరించిన
వరవరి యప్రియము తన మనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి
పరాయణము పరమ ధర్మపథముల కెల్లన్
(సుహృద్భారతము)

శ్రీ ఆనందనామ సం. నిజభాద్రపద శు. పూర్ణిమ
మంగళవారం

చక్కెర పరిశ్రమాభివృద్ధి

—:o:—

భారత చక్కెర సాంకేతికుల సదస్సుసందర్భంలో మాట్లాడుతూ కేంద్ర వ్యవసాయశాఖసహాయమంత్రి శ్రీ బి. పి. మౌర్య ఆంధ్రప్రదేశ్ చక్కెర ఉత్పత్తి రంగంలో ముందంజ వేస్తోందన్నారు. దానికి అనకాపల్లిలోని పరిశోధనాసంస్థ, వ్యవసాయ విశ్వవిద్యాలయం తోడ్పడుతున్నాయని శ్రీ మౌర్య అన్నారు. ఆయన చక్కెర, ఆహారపదార్థాలలో విటువంటి స్థానం ఆక్రమిస్తున్నదో పేర్కొన్నారు. ఈ పదార్థం సామాన్య మానవుడికి అందుబాటులో ఉండాలన్నారు. స్వేచ్ఛా విపణిలో పంచదార ధరలు సామాన్య మానవుడికి అందుబాటులో లేనంతే అతిశయోక్తి కాదనిపిస్తుంది చెరకులో చక్కెరశాతం, ఉత్పత్తితో అది లభ్యంగావడం ఎక్కువ దిగుబడి యిచ్చే సంటలు, యివన్నీఎంత ముఖ్యమో కేంద్రమం త్రివివరించారు ఎరువులు, నీరు మొదలైనవి బాగా దొరికినప్పుడే శ్రీ మౌర్య చెప్పిన అభివృద్ధి కూడా బాగా నీలవుతుంది. ఆయన ప్రపంచ మార్కెట్‌లలో చక్కెర వెల నూరు పౌనుల నుండి యాడు సంవల డెబ్బయి పౌనుల దాకా పెరిగిందన్నారు. 1974లో 5 లక్షల టన్నుల పంచదార ఎగుమతి చేసి 230 కోట్ల రూపాయల విదేశీ దవ్యం సంపాదించవచ్చునని శ్రీ మౌర్య అన్నారు. కాని దేశంలో పరిస్థితులనికూడా దృష్టిలోఉంచుకుంటే మంచిదనిపిస్తుంది. చక్కెర పరిశ్రమ విచారణ సంఘంవారు రోజుకి 2000 టన్నుల చెరకును ఆడగలిగిన కర్మాగారాలు ఎన్నివుంటే అంత మంచిదని, ఇంత శక్తిని కల్పించుకొనటాన్ని ప్రోత్సహించాలని సూచించారు. ఈ సూచనని ప్రభుత్వంవారు అంతగా పట్టించుకున్నట్లు కనిపించలేదు. 1964 లో అసలు చక్కెర లైసెన్సు ఒక్కటి కూడా యివ్వబడలేదట. 1967లో ఒక లైసెన్సు మాత్రమే మంజూరు అయిందట. 1968లో మూడు మంజూరుకాగా 1969లో 34 దాకా మంజూరు అయినాయట. లైసెన్సులు యిచ్చే పద్ధతి కూడా సహేతుకమైనదిగా కనిపించదు. ఆగస్టు, సెప్టెంబరు నెలల్లో పంచదార పరిశ్రమ రు 18 కోట్ల లాభం సంపాదించలేదని శ్రీ మౌర్య వాదించడం కొంత విచిత్రంగా వుంటుంది. ఫ్యాక్టరీలకి నష్టాలు వచ్చినట్లయితే, ఆ నష్టాలని పూడ్చడానికిస్వేచ్ఛావిపణిలో చక్కెర అమ్ముడు పోయినా సబ్సిడీలద్వారా ఎగుమతులను పెంచుకొన్నాభారాన్ని భరించేది ప్రజలేనని గుర్తించాలి.

భద్రాచలంలో రు.30 కోట్లతో కాగితం ఉత్పత్తి కర్మాగారం
— ముఖ్యమంత్రి ప్రకటన

(ఆంధ్రపత్రిక ప్రత్యేక ప్రతినిధి)

భద్రాచలం, సెప్టెంబరు 30 : ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు నిన్న సాయంకాలం ఇక్కడ బస్‌స్టాండ్ భవనాలకు శంకుస్థాపన చేశారు.

భద్రాచలం వచ్చే యాత్రికులకు ఈబస్సు స్టాండువల్ల మంచి ప్రయోజనం చేకూరగలదన్న ఆకాంక్షను ఆయన వెలిబుచ్చారు.

ఇక్కడ నుంచి మధ్యప్రదేశ్‌కు, ఇటు రాజమండ్రికి రాకపోకల సౌకర్యాలు వృద్ధి కాగలవన్న అభిప్రాయాన్ని ఆయనప్రకటించారు.

భద్రాచలంలో 30 కోట్ల రూపాయిలతో కాగితంమిల్లును నెలకొల్పదలిచామని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

గోదావరి తీరాన గల బొగ్గు గనుల నుంచి బొగ్గును పడవలద్వారా ఎగుమతిచేస్తామన్నారు.

దుమ్ముగూడెం దగ్గర తోడిసోత ప్రభావితమయినందువల్ల గోదావరికి రెండు వైపుల పొలాలకు నీటిపారుదల సౌకర్యాలు అభివృద్ధిచెందగలవని ఆయన చెప్పారు.

భద్రాచలం, హైదరాబాద్ సూపర్‌డీలక్స్ బస్సుకు మంత్రి శ్రీ రాజారాం ప్రారంభోత్సవం చేశారు. ఆర్. టి. సి. అధ్యక్షుడు శ్రీ పి. నరసింగరావు మాట్లాడుతూ రాష్ట్రంలోని పుణ్యక్షేత్రాలన్నింటికి బస్సులు వేస్తున్నామన్నారు. ఖమ్మంజిల్లాలో బస్సు సర్వీసుల కోసం కోటిరూపాయిలు ఖర్చు పెడుతున్నామన్నారు. రాష్ట్రంలో బస్సు సౌకర్యాలఅభివృద్ధికి 25 కోట్ల రూపాయిలసహాయాన్నున్నామని ఆయన తెలియజేశారు.

ముఖ్యమంత్రి శ్రీ వెంగళరావు, మంత్రి శ్రీ రాజారాం, మంత్రి శ్రీ చొక్కారావుప్రభృతులు సీతారాముల ఆలయాన్నిదర్శించిపూజలు చేశారు.

—:o:—

అక్టోబరు 8 న నిరసన దినం : కాలేజి అధ్యాపకుల నిర్ణయం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 30: అక్టోబరు 8 వ తేదీన నిరసన దినాన్ని పాటించాలని రాష్ట్ర కళాశాల విశ్వవిద్యాలయ అధ్యాపకుల సంఘాలకు చెందిన తాత్కాలిక సంఘం నిర్ణయించింది. అఖిలభారత సమాఖ్యా పిలుపుమేరకు యీనిరసన దినాన్ని పాటిస్తున్నారు. నిన్న జరిగిన తాత్కాలిక సంఘం సమావేశంలో యీ నిర్ణయం గైకొన్నారు.

—:o:—

చౌఎన్ లైకు ప్రధాని శ్రీమతి గాంధి సందేశం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: చైనా 25వ వార్షికోత్సవ సందర్భంగా చైనాప్రధాని చౌఎన్ లైకు ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధి అభినందన సందేశం పంపారు.

చైనా పీపుల్స్ రిపబ్లిక్ 25వ వార్షికోత్సవ సందర్భంగా, చైనాప్రజలు, ప్రభుత్వానికి, తాము పంపే అభినందనలు, శుభాకాంక్షలు స్వీకరించవలసిందిగా ప్రధాని తమ సందేశంలో కోరారు.

మేనారు మాజీ మహారాజా విషాదగాథ !

బెంగుళూరు, సెప్టెంబరు 28: ఇటీవల నధిపోయిన మైసూరు మాజీ మహారాజా శ్రీజయచామరాజ వడియార్ లోకులకు దూదావు రు. 70 లక్షలదాకా బాకీపడి వున్నట్లు ముఖ్యమంత్రి శ్రీదేవరాజ్ అర్స్ సేడిక్కడ విలేకరులకు తెలియజేశారు.

మానసికంగా కృంగి, శారీరకంగా క్షీణించి, ఆర్థికంగా చితికిపోయిన స్థితిలో ఆయన మరణం సంభవించిందని, దానికితోడు సుఖ సంతోషాలులేని కుటుంబ జీవనం ఆయన మృతి మరింత త్వరగా సంభవించడానికి కారణమయిందని శ్రీ అర్స్ చెప్పారు.

ఆయన సింహాసనం అధిష్ఠించిన సమయానికే చాలావరకు పెద్దలందరూ గతించారు. రాజ భవనంలో జరిగే కుట్రలు, ముఠాల ఎత్తుగడల మధ్య ఆయన ఘపలయాన ప్రారంభమయింది. నిజానికి ఆయన జీవితమంతా విషాద సంఘటనలతో కూడి వున్నది. ఆయనచుట్టూ చేరిన బంధువులు అధికారులు ఆయనను బాగా ఉపయోగించుకున్నారు. ఈ విధంగా కొన్ని కోట్ల రూపాయలు స్వాహా చేయబడినవి." అని వివరించారు.

లలిత్ లీలాధర్ ధోలాకియా అరెస్టు : పేరు మోసిన దొంగ రవాణా వ్యాపారి

బొంబాయి, సెప్టెంబరు 30 : పేరు మోసిన దొంగరవాణాదారులలో ఒకడుగా చెప్పబడుతున్న లలిత్‌లీలాధర్ ధోలాకియా నిన్న బొంబాయి పోలీసులకు స్వయంగా లొంగిపోయాడు. పోలీసులు అతడిని అరెస్టు చేసి ఎరవాడా జైలుకు పంపించారు.

అంతరంగిక భద్రతా చట్టం క్రింద 16 మంది పేరుమోసిన దొంగరవాణాదారులు' వారి ముఖ్య అనుచరులను అరెస్టు చేయడానికి వారెంటులు జారీ అయినాయి. నిన్న లలిత్ అరెస్టుతోపాటు 16 మంది అరెస్టుల కార్యక్రమం పూర్తి అయింది. వీరిలో బాఖియా మినహా మిగిలిన వారినందర్నీ ఎరవాడా జైలుకు ఆక్కడ నుంచి యు. పి. రాజస్థాన్ జైళ్లకు తరలించారు.

సెప్టెంబర్ 18 నుంచి లలిత్‌ధోలాకియా తప్పించుకుని తిరుగుతున్నాడు. ధోలాకియా అత్యాధునికమయిన పరికరాలు వైర్‌లెస్ సామగ్రి అమర్చిన తన విదేశీకారులో దొంగ సరకును చేరవేస్తూ ఉండేవాడు.

కలకత్తాలో

కలకత్తా, సెప్టెంబరు 30 : కలకత్తా ప్రాంతంలో పేరుమోసిన దొంగరవాణాదారులలో ఒకడయిన దిలీప్‌కుమార్‌దత్తాను నిన్న 24 పరగణాల జిల్లాలోని బోస్‌గాన్ వద్దఅరెస్టు చేశారు.

న్యూఢిల్లీలో అంతరంగిక భద్రతాచట్టం క్రింద మరో ఇద్దరు దొంగరవాణాదారులను నిన్న అరెస్టు చేశారు.

బీహారు ఉద్యమానికి నైతిక బలం లేదు : దీక్షిత్ విమర్శ

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30 : బీహారులో శ్రీ జయప్రకాశ్‌నారాయణ నాయకత్వాన జరుగుతున్న ఉద్యమానికి నైతికబలంలేదని, అది కేవలం రాజకీయ ప్రయోజనాలకోసం ప్రారంభించిన ఉద్యమమని దేశీయాంగ మంత్రి శ్రీ ఉమాశంకర్ దీక్షిత్ చెప్పారు.

మొన్న రాత్రి ఇక్కడ జరిగిన కాంగ్రెసు వాదుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీహారులో నిరాశ, నిస్పృహ చెందిన రాజకీయవాదులు అనేకమంది కలసి ఏదో విధంగా తిరిగి అధికారంలోకి రావాలని ప్రయత్నిస్తున్నారని పరదలవల్ల, దుర్భిక్షంవల్ల, ఆర్థిక ధరలవల్ల ప్రజలు బాధపడుతుండగా పరిపాలనను స్తంభింపజేయగలమని బెదరించడం ద్వారా జయప్రకాశ్‌వర్గం ప్రస్తుత పరిస్థితిని మరింత క్లిష్టం చేస్తున్నదని విమర్శించారు.

ఈ ఉద్యమాన్ని కాంగ్రెసువాదులు ఒక సవాలుగా తీసుకుని ప్రజలకు సేవచేయడానికి ఉద్యమించాలని దీక్షిత్ ఉద్బోధించారు.

బీహార్ పి. సి. సి. విజ్ఞప్తి

పాట్నా, సెప్టెంబరు 30 : బీహారు ప్రజలు, ముఖ్యంగా యువకులు జయప్రకాశ్ నాయకత్వాన అక్టోబరు 2 వ తేదీ నుంచి జరిగే ప్రజా వ్యతిరేక ఉద్యమాన్ని ఒక సవాలుగా తీసుకుని ప్రతిఘటించాలని బీహారు ప్రదేశ్ కాంగ్రెసులోని రాజకీయ ఉపసంఘం ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేసింది.

విజయవాడలో బాలల పుస్తక ప్రదర్శన

విజయవాడ, సెప్టెంబరు 30 : విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్‌వారు ఏర్పాటుచేసిన బాలల పుస్తక ప్రదర్శనకు మద్రాసులోని రష్యా దవుత్య ప్రతినిధి కార్యాలయ అసిస్టెంటు కమిషనర్ శ్రీ వి. ఎస్. పెస్కోర్ ప్రారంభోత్సవం జరిపారు. 3000 లక్షల పుస్తకాలను బాలలకోసం రష్యా గ్రంథ ప్రచురణ కర్తలు ప్రచురించారని ఆయన చెప్పారు. బాలలలో పటనాసక్తి పెంపొందించడానికి రష్యా ప్రభుత్వం శక్తివంచన లేకుండా కృషి చేస్తున్నదన్నారు.

విజయవాడ ఆకాశవాణి కేంద్రం డైరెక్టర్ శ్రీ బి. రజని కాంతారావు అధ్యక్షత వహించారు.

ప్రచురణాలయం మేనేజరు శ్రీ పి. పి. సి. జోషి ముఖ్య అతిథికి, అహూతులకు స్వాగతం చెప్పారు.

దళిత వర్గాల సంక్షేమానికి వివిధ రాష్ట్రాలలో ఏకీకృత పథకాలు : ఎ.ఐ.సి.సి. ప్రతినిధి సూచన

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 30 : వెనుకబడిన తరగతులు షెడ్యూల్డు కులాల, తెగల అల్ప సంఖ్యాక వర్గాల సమస్యల పరిష్కారానికి అన్ని రాష్ట్రాలు శాస్త్రీయమైన ఒకేరకపు ధాన్ని చేపట్టాలని ఎ. ఐ. సి. సి. ప్రత్యేక ప్రతినిధి శ్రీ బి.బసవలింగప్పబిన్నభక్కడుపత్రికల వారితో హైదరాబాదులో చెప్పారు.

సక్రమమైన పథకాలు లేకపోవడంవల్ల ఈ వర్గాల సంక్షేమానికి ఖర్చు పెడుతున్న డబ్బు వృధా అవుతున్నదని ఆయన అన్నారు.

ఈ వర్గాల సమస్యల పరిష్కారానికి వివిధ రాష్ట్రాలు విభిన్న పద్ధతులతో వ్యవహరిస్తున్నవని దీని ఫలితంగా ఈ వర్గాల వారి పరిస్థితి అధ్వాన్నంగానే ఉన్నదని ఆయన చెప్పారు.

దళితవర్గాల ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, తమజీవన పరిస్థితులు మెరుగుపరుచుకునే దృష్టితో ఏదో ఒక రాజకీయ పార్టీలో చేరాలని ఆలోచిస్తున్నారని శ్రీ లింగప్ప పేర్కొన్నారు.

ఆంధ్రప్రదేశ్‌లో కొన్ని ప్రాంతాలలోపారిజనుల పరిస్థితి అధ్వాన్నంగా ఉన్నదని,బావుల నుంచి మంచినీరు తెచ్చుకోడానికికూడావారిని అటకాయిస్తున్నారని హరిజనవాడలు ఉన్నచోట్ల బస్సులు కూడా ఆపడంలేదని ఆయన తెలిపారు.

అన్నిరాష్ట్రాలలోను పర్యటించిన తర్వాత తాను కేంద్ర ప్రభుత్వానికి వివేదిక సమర్పించ గలనని ఆయన చెప్పారు.

దళితవర్గాల పరిస్థితులను పరిశీలించి తగు సూచనలు చేసేందుకు శ్రీ లింగప్పను ప్రత్యేక ప్రతినిధిగా పంపారు.

కోజికోడ్, సెప్టెంబరు 30 : మూపూరు గ్రామం వద్ద మార్క్సిస్టు వ్యవసాయకూలీలకు రైతులకు మధ్య జరిగిన సంఘర్షణలో 27 మంది గాయపడ్డారు.

—:o:—

వెండి ధర

సెప్టెంబరు 30 :
హైదరాబాద్ మార్కెట్
వెండి 1 కిలో రు. 1020—00
" 10 గ్రాములు రు. 10—30

పంటల అభివృద్ధికి హెచ్చు నిధులఆవశ్యకత: కేంద్ర సంఘానికి ముఖ్యమంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 30: ఆహారధాన్యాల ఉత్పత్తులు శీఘ్రంగా అభివృద్ధి చెందడానికి ఏలుగా ఇతోధికంగా నిధులు అవసరమని ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు తమతో చెప్పారని జాతీయ వ్యవసాయాభివృద్ధి సంఘం అధ్యక్షుడు శ్రీ నాథురామ్ మీర్దా చెప్పారు.

ఈ సంఘం సభ్యులు గత రెండు రోజులుగా ఇక్కడ ముఖ్యమంత్రిని మంత్రులను, అధికారులను, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయం అధికారులను, అభ్యుదయ రైతులను కలుసుకుని చర్చలు జరిపారు.

శ్రీ మీర్దా నిన్నఇక్కడ పత్రికా గోష్ఠిలో మాట్లాడుతూ రైతులు మరింతగా లాభం వచ్చే పంటల జోలికి పోకుండా ఆహారధాన్యాలు పండించాలంటే రైతులకు ధాన్యంధర మరింత ప్రోత్సాహకరంగా ఉండాలని ముఖ్యమంత్రి తమతో చెప్పారని తెలిపారు.

తమ చర్చలు స్వల్పకాలిక, దీర్ఘకాలిక సమస్యలపై విపులంగా జరిగినవని భూములు, నీటివనరుల సక్రమ వినియోగం, భూగర్భ జల సంపద వినియోగం, విత్తనాలు, ఎరువులు పశుగణాభివృద్ధి, క్షీరోత్పత్తి, మత్స్య పరిశ్రమ, అడవుల అభివృద్ధి మొదలైన అనేక విషయాలపై తాము చర్చించామని, మీర్దా పేర్కొన్నారు.

పంటకాల్వల అభివృద్ధికి కృషి చేయాలని, నీటిపారుదాన్ని అదుపు చేయాలని, రాష్ట్ర ప్రభుత్వాధికారులకు తాము సూచించామని ఆయన పేర్కొన్నారు.

వ్యవసాయ కూలీలకు వేతనాలు పెంచాలని, వారికి కట్టించి ఇచ్చిన ఇళ్ల ఖర్చునువాయిదానిలో చెల్లించలేక పోతున్నారని, ఎఫ్. ఐ. సి. నుంచి డబ్బు తెచ్చినందున ఆ డబ్బునుతెల్లించే భారం రాష్ట్ర ప్రభుత్వం మీద పడిందని రాష్ట్రాధికారులు తమతో చెప్పారని మీర్దా పేర్కొన్నారు.

ఈ సంఘం 1975 జూన్ నాటికి తన నివేదికను కేంద్రానికి అందజేస్తుంది.

పిరు ఇంతవరకు పంజాబ్, హర్యానా, పశ్చిమ బెంగాల్, ఒరిస్సా, కర్నాటక, ఆంధ్రప్రదేశ్‌లలో పర్యటించారు.

బీహారు సమస్య

50 — 9

(10రూ.లుబహుమతిపొందినలేఖ)

మాఘారి గ్రంథాలయంలో 50 మంది సభ్యులు. అందులో 9 మంది కూర్చునేందుకు మాత్రమే స్థలం ఉంది.

సయ్యద్ ఉస్మాన్, ఇంటర్మీడియట్, హోళగుండా పోస్ట్, ఆలూరు తాలూకా, కర్నూలు జిల్లా.

మనమా నాగరికులం ?

ఏ దేశానికైనా శీలం వుంటుంది. ఆ దేశీయులు వారి దేశశీలానికి పరదేశాల్లో — ప్రతినిధులుగా వుంటూవుంటారు. వారి ప్రవర్తనను పట్టి వారి దేశపు సంప్రదాయాన్ని, సంస్కృతిని ఇతరులు అంచనా వేస్తారు. అందుకే దేశానికో జాతీయతా దృక్పథం, ప్రజలకో జాతీయతాభావం వుండాలని పెద్దలు అంటూ వుంటారు. కాని కాగడా వేసి వెదికినా యీనాడు మనదేశంలోనూ మన ప్రజల్లోనూ యింతాంటిని కనిపించే ఆస్కారంలేదని యీ నాడు భద్రతాచట్టం కిందికి వచ్చి తలొగ్గుతున్న వాళ్లని జట్టి చూస్తే తెలిసిపోతూంది.

జాతీయతాభావం పెల్లుబికి పెల్లుబలా పారిన రోజులు — మనకీ వుండేవి గతంలో. విదేశ వస్తువుల బహిష్కరణ జరిపి విదేశీ వస్త్రాలను కాల్చి మసిచేశారట అప్పుడు. కాని యిప్పుడా? లక్షల విలువచేసే విదేశీ వస్త్రాలు తిన్నగా రాజమార్గాన దిగుమతి చేసే అవకాశం లేదు కనుక దొంగతనంగా రకరకాల పేర్ల దిగుమతి చేస్తున్నారు. ఇవి వెల్లి దొంగతనంగా అంతకంత ఖరీదులు యిచ్చి కొనుక్కుంటున్నారు జనం! పరదేశి వస్తువులపై ధనిక వర్గానికి ఎక్కువ మోజు వుండేది పూర్వం. కాని యిప్పుడది — సర్వే సర్వత్రా తాకింది. చీమల్లా డబ్బు కూడబెట్టి ఒక ఫారిన్ నైలెక్సు కొంటుందే గాని సామాన్య గృహిణి — ఒక ధర్మపరం పట్టుచీర కొనడానికి వెనుతీస్తుంది. ఇలా మనం అంటే గృహిణి సమాధానం ఏమిటో తెలుసా? 'పట్టు చీరలు పట్టుమని పదేళ్లంటాయా? వుండవు. పలిగి ముడతలుపడి కట్టివిప్పిన ప్రతిసారీ యిస్త్రీ చేయాలి. వీట్లు కింతవాకిరీ చేసే బదులు హాయిగా వో ఫారిన్‌నైలెక్సు కొంటే బ్రతికివున్నన్నాళ్లు వుంటుంది. యిలా వీళ్లలో ముంచి తీస్తే మురికిపోయి కొత్తదానిలా వుంటుంది. అందుకే వాటిపై యీ మోజు. ఆకర్షణ.' నిజమే — కాని మనదేశంలో మిల్లులే తయారించిన ఇంతటి సిల్కులున్నాయి. అవి విదేశీమార్కెట్టు కోసం అంటూ కేటాయించేస్తున్నారంటారు. మన వ్యాపారస్తులకో దురుద్దేశ్యం వుంది. పైదేశాలకి పంపేవి చాలా బాగానూ, దేశంలో అమ్మకానికుంచేవి చాలా హీనంగానూ తయారిస్తారు. అక్కడికి — మనవాళ్లకివి చాలవా అన్నట్లు! వ్యాపారస్తులకి సవతిబిడ్డల పట్ల చూపే దృక్పథం తొలిసారి — హాయిగా ఫారిన్ ముద్రకోసం వెతకరు మనవాళ్లు.

మన చేనేత వస్త్రాలకి విదేశంలో వున్న గౌరవం స్వదేశంలో లేదు. దీనికి కారణం లేకపోలేదు. చేనేతవస్త్రాలు ఖరీదు పెట్టేగాని కొన్నమంచివి రావు. వచ్చినా, పైగృహిణి అన్నట్టు వాటికి చేయవలసిన వాకిరీఎక్కువ. వాటి మన్నికా తక్కువే. ఇద్దరు చూడండి. ఎంత దేశభక్తితో దాన్ని కొని కట్టాలన్నా పట్టుమని పదినెల్లరాదు. చిరగడం మొదలు పెడితే అగదు. ఖరీదు ఎక్కువ. యివన్నిటినీ తోసిరాజని కొనాలంటే — డబ్బేది?

అందుకే — ధనికులు, దేశసేవకులు తప్పనిసరి సందర్భాలకి ఘరానాగా స్వదేశీ వస్త్రాలు ధరించుతూ వుంటారు. (అవసరానికి గాంధిటోపీ ధరించినట్టు!)

మన అడ్డకాలకి, మన వస్త్రాలకి దేశంలో గిరాకీ పెంచే పెద్దఎత్తు ప్రయత్నంచేయాలి ముందు — అధికార వర్గం. యీ విషయంలో దేశీయులని చిన్నచూపూ చూడ్డం వల్లే — దొంగవ్యాపారం పామనమూర్తిలా పెరిగి హిమాలయాల నుంచి కన్యాకుమారి దాకా వ్యాపించింది. అర్థంకాని కట్టుబాట్లు, అనవసరపు అధికార వర్గాల అడ్డంకులు అన్నీ కలిసి కాసిచెట్టి వీధికి, దొంగవ్యాపారులు కొట్లకి — దొంగతనంగా జనాన్ని పరుగెత్తేలా చేస్తున్నాయి. ఎగుమతి దిగుమతుల విషయంలో ప్రభుత్వం చేపడుతున్న పదిరేటే తప్పించి — యీ దొంగవ్యాపారం పోదు. ఇంకో దారి వెతుకుతూనే వుంటుంది.

ఇదినారీదృక్పథం
** కె రోమలక్ష్మి **

నిన్న అడ్డకాలకి, మన వస్త్రాలకి దేశంలో గిరాకీ పెంచే పెద్దఎత్తు ప్రయత్నంచేయాలి ముందు — అధికార వర్గం. యీ విషయంలో దేశీయులని చిన్నచూపూ చూడ్డం వల్లే — దొంగవ్యాపారం పామనమూర్తిలా పెరిగి హిమాలయాల నుంచి కన్యాకుమారి దాకా వ్యాపించింది. అర్థంకాని కట్టుబాట్లు, అనవసరపు అధికార వర్గాల అడ్డంకులు అన్నీ కలిసి కాసిచెట్టి వీధికి, దొంగవ్యాపారులు కొట్లకి — దొంగతనంగా జనాన్ని పరుగెత్తేలా చేస్తున్నాయి. ఎగుమతి దిగుమతుల విషయంలో ప్రభుత్వం చేపడుతున్న పదిరేటే తప్పించి — యీ దొంగవ్యాపారం పోదు. ఇంకో దారి వెతుకుతూనే వుంటుంది.

మనమా నాగరికులం ?

ఏ దేశానికైనా శీలం వుంటుంది. ఆ దేశీయులు వారి దేశశీలానికి పరదేశాల్లో — ప్రతినిధులుగా వుంటూవుంటారు. వారి ప్రవర్తనను పట్టి వారి దేశపు సంప్రదాయాన్ని, సంస్కృతిని ఇతరులు అంచనా వేస్తారు. అందుకే దేశానికో జాతీయతా దృక్పథం, ప్రజలకో జాతీయతాభావం వుండాలని పెద్దలు అంటూ వుంటారు. కాని కాగడా వేసి వెదికినా యీనాడు మనదేశంలోనూ మన ప్రజల్లోనూ యింతాంటిని కనిపించే ఆస్కారంలేదని యీ నాడు భద్రతాచట్టం కిందికి వచ్చి తలొగ్గుతున్న వాళ్లని జట్టి చూస్తే తెలిసిపోతూంది.

జాతీయతాభావం పెల్లుబికి పెల్లుబలా పారిన రోజులు — మనకీ వుండేవి గతంలో. విదేశ వస్తువుల బహిష్కరణ జరిపి విదేశీ వస్త్రాలను కాల్చి మసిచేశారట అప్పుడు. కాని యిప్పుడా? లక్షల విలువచేసే విదేశీ వస్త్రాలు తిన్నగా రాజమార్గాన దిగుమతి చేసే అవకాశం లేదు కనుక దొంగతనంగా రకరకాల పేర్ల దిగుమతి చేస్తున్నారు. ఇవి వెల్లి దొంగతనంగా అంతకంత ఖరీదులు యిచ్చి కొనుక్కుంటున్నారు జనం! పరదేశి వస్తువులపై ధనిక వర్గానికి ఎక్కువ మోజు వుండేది పూర్వం. కాని యిప్పుడది — సర్వే సర్వత్రా తాకింది. చీమల్లా డబ్బు కూడబెట్టి ఒక ఫారిన్ నైలెక్సు కొంటుందే గాని సామాన్య గృహిణి — ఒక ధర్మపరం పట్టుచీర కొనడానికి వెనుతీస్తుంది. ఇలా మనం అంటే గృహిణి సమాధానం ఏమిటో తెలుసా? 'పట్టు చీరలు పట్టుమని పదేళ్లంటాయా? వుండవు. పలిగి ముడతలుపడి కట్టివిప్పిన ప్రతిసారీ యిస్త్రీ చేయాలి. వీట్లు కింతవాకిరీ చేసే బదులు హాయిగా వో ఫారిన్‌నైలెక్సు కొంటే బ్రతికివున్నన్నాళ్లు వుంటుంది. యిలా వీళ్లలో ముంచి తీస్తే మురికిపోయి కొత్తదానిలా వుంటుంది. అందుకే వాటిపై యీ మోజు. ఆకర్షణ.' నిజమే — కాని మనదేశంలో మిల్లులే తయారించిన ఇంతటి సిల్కులున్నాయి. అవి విదేశీమార్కెట్టు కోసం అంటూ కేటాయించేస్తున్నారంటారు. మన వ్యాపారస్తులకో దురుద్దేశ్యం వుంది. పైదేశాలకి పంపేవి చాలా బాగానూ, దేశంలో అమ్మకానికుంచేవి చాలా హీనంగానూ తయారిస్తారు. అక్కడికి — మనవాళ్లకివి చాలవా అన్నట్లు! వ్యాపారస్తులకి సవతిబిడ్డల పట్ల చూపే దృక్పథం తొలిసారి — హాయిగా ఫారిన్ ముద్రకోసం వెతకరు మనవాళ్లు.

మన చేనేత వస్త్రాలకి విదేశంలో వున్న గౌరవం స్వదేశంలో లేదు. దీనికి కారణం లేకపోలేదు. చేనేతవస్త్రాలు ఖరీదు పెట్టేగాని కొన్నమంచివి రావు. వచ్చినా, పైగృహిణి అన్నట్టు వాటికి చేయవలసిన వాకిరీఎక్కువ. వాటి మన్నికా తక్కువే. ఇద్దరు చూడండి. ఎంత దేశభక్తితో దాన్ని కొని కట్టాలన్నా పట్టుమని పదినెల్లరాదు. చిరగడం మొదలు పెడితే అగదు. ఖరీదు ఎక్కువ. యివన్నిటినీ తోసిరాజని కొనాలంటే — డబ్బేది?

అందుకే — ధనికులు, దేశసేవకులు తప్పనిసరి సందర్భాలకి ఘరానాగా స్వదేశీ వస్త్రాలు ధరించుతూ వుంటారు. (అవసరానికి గాంధిటోపీ ధరించినట్టు!)

మన అడ్డకాలకి, మన వస్త్రాలకి దేశంలో గిరాకీ పెంచే పెద్దఎత్తు ప్రయత్నంచేయాలి ముందు — అధికార వర్గం. యీ విషయంలో దేశీయులని చిన్నచూపూ చూడ్డం వల్లే — దొంగవ్యాపారం పామనమూర్తిలా పెరిగి హిమాలయాల నుంచి కన్యాకుమారి దాకా వ్యాపించింది. అర్థంకాని కట్టుబాట్లు, అనవసరపు అధికార వర్గాల అడ్డంకులు అన్నీ కలిసి కాసిచెట్టి వీధికి, దొంగవ్యాపారులు కొట్లకి — దొంగతనంగా జనాన్ని పరుగెత్తేలా చేస్తున్నాయి. ఎగుమతి దిగుమతుల విషయంలో ప్రభుత్వం చేపడుతున్న పదిరేటే తప్పించి — యీ దొంగవ్యాపారం పోదు. ఇంకో దారి వెతుకుతూనే వుంటుంది.

శ్రీ గిరి ఉద్యమం

అయ్యా ! శ్రీ వి. వి. గిరి గారు ఒక ప్రకటనలో, నేడు దేశములో అరాచకము, అవినీతి, బ్లాక్ మార్కెట్, లంచగొండితనము మొదలగునవి పెరిగినవని ప్రకటించారు. దానిని నిరోధించుటకు అక్టోబరు 2 నుంచి బెంగుళూరులో ఉద్యమము ప్రారంభిస్తున్నట్లు తెలియచేశారు. ఈ విషయము పదివిన నాకు నాలా ఆశ్చర్యము కలిగినది. ఎందువలన అనగా కొలది కాలము క్రితమువరకు దేశములో నెల్ల అత్యున్నతమైన రాష్ట్రపతి పదవిని అలంకరించిన వి. వి. గిరి గారికి కేవలము ప్రస్తుతము ఈ దేశములో లంచగొండితనము, అరాచకము, అవినీతి, బ్లాక్ మార్కెట్ కనిపిస్తున్నట్లు ప్రకటన చేయుట చాలాశోచనీయము. వారు తాము అధికారములో ఉన్నప్పుడు నిరోధించలేని వి. వి. గిరి గారు, ఒక సామాన్య పౌరుడుగా ఉద్యమము ద్వారా సాధిస్తానని కోవటం చాలా విచారించదగ్గ విషయము.

బి. లక్ష్మీశ్వరరావు,
నోములవారివీధి, సంగడిగుంట,
గుంటూరు.

జీవహింస

అయ్యా ! అక్టోబరు 2— గాంధిజయంతి నాడు హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడ, నెల్లూరు, చిత్తూరు,కడప,కర్నూలు, అనంతపురం, ఏలూరు, కాకినాడ, శ్రీకాకుళం, రాజమండ్రి, తెనాలి, తుని యిత్యాది అనేక మున్సిపాల్టీలు వధశాలలు మూసివేయవలసి వున్నది. వధశాలలు మూసివేయవలసిన రోజులలో 10 రోజులు ముందుగానే ఆయా మున్సిపాల్టీల కమీషనర్లకు ఆయా దినాలలో వధశాలలు మూసివేయుటయేగాకమాంసపు వటర్కెట్‌లోనాని, ఖుర్సీలో లినిట్సులో మరి చుట్టుగాని అక్రమ జంతువధ జరుపువారిపై, జంతువధశాలలు మూసివేయవలసిన రోజులలో జంతువధ జరుపువారిపై మున్సిపల్ అధికారులు స్వయంగా దర్యాప్తు జరిపి చట్టధిక్కార ప్రవృత్తిని ప్రజాబాహుళ్యంలో ప్రజలం కాకుండా యుండు నట్లు చూడవలెనని, జీవరక్షణ సంఘం వారు వ్రాయు లేఖలకు ఎట్టి చర్య గైకొన్నది తెలియచుండవలెనని ఉత్తర్వులు వారి చేయగలండులకు రాష్ట్ర ప్రభుత్వాన్ని అభ్యర్థించుచున్నాను.

వీలారామకృష్ణ,
కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ జీవరక్షణ సంఘం,
గుంటూరు—3, మకాం

Grams: COOP SUGAR Anakapalli. Phone: 324&395

అనకాపల్లి కో ఆప్ అగ్రికల్చరల్ & ఇండస్ట్రియల్ సొసైటి లి., తుమ్మపాల, విశాఖపట్నం జిల్లా (ఆం. ప్ర)

(అనకాపల్లి రైల్వేస్టేషన్)

బహిరంగ వేలము పంచదార అమ్మకమునకు టెండరు

"1974 అక్టోబరు నెల కోటాలో బహిరంగవేలములో పంచదార కొనుగోలుకు టెండరు", అని టెండరు కవరుమీద వ్రాసిన, టెండర్లను హోల్‌సేల్ లైసెన్సుదారులనుండి మరియు హోల్‌సేల్ డీలర్స్/ కమీషన్ ఏజెంట్స్ నుండి ఈ క్రింద తెలిపిన విధంగా సీలువేసిన టెండర్లు కోరబడుచున్నవి.

వేలము	అమ్మకమునకు అభించు బస్తాలెన్స్	గ్రేడు	టెండర్లు స్వీకరించు ఆఖరుతేది	టెండర్లు తెరువబడు తేది
1.10.1974నుండి 7.10.74వరకు మొదటివారము	1190	డి.30 డి.29 ఇ.30	1—10—74	1—10—74 సా. 3.30 గం.
8.10.74నుండి 15.10.1974వరకు రెండవవారము	1190	డిటో	8—10—74	8—10—74 సా. 3.30 గం.
16.10.74నుండి 22.10.74వరకు మూడవవారము	794	డిటో	16—10—74	16—10—74 సా. 3.30 గం.
23.10.74నుండి 31.10.74వరకు నాలుగవవారము	795	డిటో	23—10—74	23—10—74 సా. 3.30 గం.

టెండర్లు పోస్టు ద్వారా పై తెలిపిన తేది, సమయములోగా మాకు అందునట్లు పంపవలెను. లేదా ఈ ఆఫీసు టెండరు పెట్టెలో పడవేయవలెను.

100 బస్తాలకు లేక ఒక లారీ లోడుకు తక్కువ ఆఫరు సాధారణంగా అంగీకరించరు. ఏ ఆఫరునుగాని లేక అన్ని ఆఫర్లనుపూర్తిగా లేక పాక్షికంగా కారణములు చూపనవసరములేకుండా అంగీకరించుటకు లేక నిరాకరించుటకు హక్కు మేనేజిమెంటువే రిజర్వు చేసుకొనబడినది. అమ్మకములన్నియు మా సాధారణ అమ్మకపు షరతులు, నిబంధనలకు లోబడి యుండవలెను.

తెలియజేయవలసిన రేటు బస్తా ఒకటికి అనగా క్వింటాలుకు ఎక్స్ ఫ్యాక్టరీ ఎక్సయిజ్ డ్యూటీ మినహాయించి లేక ఎస్. ఒ. ఆర్. అనకాపల్లి ప్రాథమిక ధర మాత్రమే అయి ఉండవలెను. ధరావతు క్రింద బస్తాకి రు 5 వంతున స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అనకాపల్లి బ్రాంచి మీద బ్యాంకు డ్రాఫ్టు రూపంలోనైనను లేక రొఖముగానైనను చెల్లించవలెను. విజయము పొందిన టెండరర్లు బస్తా కి 25 రూ.లు వంతున ధరావతుతో సహా అడ్వాన్సును టెండరు ఆంగీకరించినట్లు సమాచారము అందిన 3 రోజులలోగా చెల్లించి, కాంట్రాక్టు పొందిన పరిమాణమును రైలు/రోడ్డు మార్గములో రిలీజ్ ఆర్డరులోని వ్యాలిడిటీ పీరియడు లోగా తీసుకుని వెళ్లవలెను. విజయము పొందిన టెండరరు అడ్వాన్సు చెల్లించలేక పోయినవారు అతను చెల్లించిన ధరావతు కంపెనీవ్వే భుక్తపర్చుకొనబడును. కావలసిన యితర సమాచారము టెండర్లు ఆఫీసులో అన్ని పనిరోజులలోను పనివేళలలో తెలుసుకొనవచ్చును.

హోల్‌సేల్ షుగర్ డీలర్లు నుండి, పూర్తి వివరములు తెలియపర్చుతూ, వ్యాలిడ్ లైసెన్సు యొక్క సర్టిఫికేట్ కాపీని జతపరిచి మాకు పంపి, తమ పేర్లు నమోదు చేసుకోవలసిందిగా కోరబడుచున్నారు.

తుమ్మపాల. తేది 26—9—1974. } (సం) కె. వి ఎస్ గురునాథరావు, మేనేజింగ్ —యిన్— ఛార్జి.

ఆంధ్రప్రదేశ్ స్టేట్ ఎలెక్ట్రిసిటిబోర్డు

లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్ స్కీము

టెండరు నోటీసు

No. SE/LS/DCC/JE.R/4129/74 Dt 18—9—1974

లోయర్‌సీలేరు హైడ్రోఎలెక్ట్రిక్‌స్కీముకు సంబంధించిన ఈ క్రింది పనికి రిజిస్టర్డు కంట్రాక్టర్ల నుండి సీలువేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజినీర్, డామ్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్, లోంకరాయి (పోస్టు) వయాసీలేరు, వైజాగ్‌జిల్లా వారిచే 25—10—1974 సా. 4 గంటల వరకు కోరబడుచున్నవి.

పని పేరు	సైట్ మరియు ధరావతు	టెండరు డాక్యుమెంట్ ధర	కాంట్రాక్టు వ్యవధి	టెండరు డౌన్లోడ్ జారీచేయుటకు చివరి తేది	టెండర్లు స్వీకరించు ఆఖరు తేది	టెండర్లు తెరువబడు తేది	అర్హత
Block topping of camp Roads at Donkarayi	రు 1,75,000 రు 4375	రు 13—45	4 నెలలు	18—10—1974	20—10—1974నుండి 23—10—1974	25—10—74	అంబేమీ

టెండర్లను పైన తెలిపిన టెండర్లు స్వీకరించగడువు తేదిలోగా సా. 4—30గంటలకు హాజరైన టెండరర్లు లేదా వారి అనుమతి పొందిన వారిప్రతినిధుల సమక్షంలో తెరవెడరు.

టెండరు స్పెసిఫికేషనులను, వాటిఖరీదు ప్రాజెక్టు అకౌంట్సు ఆఫీసర్, లోయర్‌సీలేరు హైడ్రోఎలెక్ట్రిక్‌స్కీము, మోతుగూడెం వారిపేరున స్టేట్‌బ్యాంక్‌ఆఫ్‌హైదరాబాద్, భద్రాచలం బ్రాంచిపై డ్రాచేసిన డిమాండు డ్రాఫ్టును వ్రాతపూర్వకమైన నడరకాస్తుకు జతపర్చి డాబులు చేయడం ద్వారా అన్నిపని రోజులలోనూ సూపరింటెండింగ్ ఇంజినీర్ డామ్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్, లోయర్‌సీలేరు హైడ్రోఎలెక్ట్రిక్‌స్కీము, లోంకరాయి వారి ఆఫీసునుండి పొందవచ్చును.

లేదా ఖరీదును రొఖముగా ప్రాజెక్టు అకౌంట్సు ఆఫీసర్, లోయర్ సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్‌స్కీము, మోతుగూడెంవారి ఆఫీసులో చెల్లించి, రసీదు దరకాస్తు జతపర్చి టెండరు స్పెసిఫికేషనులను పొందవచ్చును.

డిమాండు డ్రాఫ్టుకాని, కాష్‌రసీదుకాని జతపర్చకుండా టెండరు స్పెసిఫికేషన్ల కొరకు వచ్చిన దరకాస్తులు పరిశీలించబడవు. మనిఆర్డర్లు, పోస్టల్‌ఆర్డర్లు, చెక్కులు టెండరు షెడ్యూలు ఖరీదు క్రింద అంగీకరించబడవు.

టెండరు షెడ్యూలు ఖరీదు, చెల్లించిన దరిమిలా ఎట్టిపరిస్థితిలో తిరిగి యివ్వబడదు.

లోంకరాయి భద్రాచలంకు 25కిమీ దూరములోనూ, నర్సీపట్నంరోడ్డు రైల్వేస్టేషనుకు (విజయవాడ—వాల్తేరు సెక్షను—దక్షిణ మధ్య రైల్వే) 185 కి.మీటర్ల దూరములోనూ గలదు

టెండరు షెడ్యూళ్లను స్వయంగాగాని లేక గుర్తించబడిన ఏజంట్ల ద్వారాగాని పొందవలెను. టెండరు షెడ్యూళ్లు సాధారణంగా పోస్టులో పంపరుకాని దరకాస్తుదారులు ప్రత్యేకంగా కోరినచోట మరియు అదనంగా రు 5—00 (అరు రూపాయలు మాత్రం) టెండరుషెడ్యూలు ఖరీదుతోబాటు చెల్లించినపుడు పోస్టులో పంపబడును. పోస్టులో టెండరుషెడ్యూళ్లు పంపినప్పుడు అవిచేరకపోయినను లేక ఆలస్యంగా చేరినను ఏ.పి.ఎస్.ఇ బోర్డుకు ఎంత మాత్రముబాధ్యత ఉండదు.

ఆలస్యంగా అందిన టెండర్లు మరియు సక్రమంగా సీలువేయని కవర్లలో వున్న టెండర్లను, డిపార్టుమెంటు ఫారములలోలేని టెండర్లు నిరాకరించెడరు.

కావలసిన యితర వివరములను సూపరింటెండింగ్ ఇంజినీర్, డామ్‌కన్‌స్ట్రక్షన్‌సర్కిల్, లోయర్‌సీలేరు హైడ్రో ఎలెక్ట్రిక్‌స్కీము, లోంకరాయి (పోస్టు) విశాఖపట్నంజిల్లా వద్దనూ లేరు ఆంధ్రప్రదేశ్‌వారి ఆఫీసునుండి పొందవచ్చును.

సూపరింటెండింగ్ ఇంజినీర్
డామ్ కన్‌స్ట్రక్షన్ సర్కిల్.

సాధన

కలు గనే కన్యకూ, కాలేజీ యువకులకూ కోరికలు ఫలింపాలంటే చదవండి "సాధన"

ఉచిత ప్రతులకు పి. బి. 1588 సికింద్రాబాద్—500003.

EDUCATIONAL

LL B B Ed., M A, B. Scs, B. Coms eligible for His, Eco.pol, Sociology&Eng ish; B A/B Com Direct Final; (Two Sittii gs for S.S L.Cs) P.U.C. without S. S. L.C; All postal courses; Last date with late fees 20-10.74; For Prospectus Rs. 2/- Usha Evening College, Tambaram, Madras-600045. Phone: 48770.

మద్రాసు, స్మాల్‌కాజెస్ కోర్టు

U. C. Suit No. 3070/1974

వాది: మెసర్స్ రేణుకా స్పిన్నర్స్ కార్పొరేషను తరుపున వారిపార్టనర్ శ్రీ వి.రామకృష్ణారావు.

ప్రతివాదులు: 1. ఆర్. ఎస్. హనుమంతరెడ్డి, పుత్రుడు సంగను బోబులురెడ్డి కేరళ కోర్టు పంచ్రమ్మ నటూ మహిళులూరు పోస్ట్, ఆత్మకూరు తాలూకా, నెల్లూరుజిల్లా.

2. యు. హజరతయ్య, నెం: 41. పెరుమాళ్ మొదలి వీధి. మద్రాసు—1.

రు 580—అను అందుకలుపున ఖర్చు అసురాబట్టుటకై వాదులపై దాఖలుచేయబడిన పై దావా తేది 11—10—74 11గం.లకు పాయిదాపడియున్నది. అదినం ప్రతివాది రెండవ స్మాల్‌కాజెస్ జడ్జి కోర్టునందు హాజరుగానిచో ఎక్సు పార్టీగా తీర్మానింపబడును.

ఎ. ఎస్ రామచంద్రన్.
వాదులతరుపు అడ్వకేటు.

కావలెను

ఆంధ్ర ప్రదేశ్‌నందు మేము ప్రారంభించబోవు కంపెనీలో పనిచేయుటకు జిల్లా వారి పట్టణం వారి, పరుగు కంపెనీ బ్రాంచి ఆఫీసులందు గమనస్తులు, స్టినో— కమ్ టైపిస్టులు — స్త్రీ పురుషులు — అకౌంటెంటు, క్యాషియర్లు, సేల్సు మేనేజర్లు, సేల్సుమెన్, లేక రిపెన్నిన్లు, ఇంటింటికి అమ్మకానికి సేలు స్త్రీలు, బ్రాంచింగు సేల్సు రెప్రజెంటేటివులు, కావలెను. వివరములకు: రీ పర్సనల్ మేనేజర్, ఇండో యేషనల్ మార్కెటింగ్ అడ్వర్‌టైజింగ్ బ్యూరో, రత్నగిరి భవన్, అంబత్తూరు, మద్రాసు 600053 వారికి తమ స్వంత అడ్రసు మరియు 0—25 పైసలు గల కవరుతోటి 10—10—74 తేది నాడు లేక అంతకు ముందుగా చేరునట్లు పంపవలెను. ఉత్తర ప్రత్యుత్తరా అన్నియు ఇంగ్లీషులోనే వ్రాసి పంపగోరబడెనైనది.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్

ఉస్మానియా మెడికల్ కాలేజి,

రెసిడెన్సీ హైదరాబాద్—500001.

నెం. 10039/B2/74 తేది20-9-74

నోటిఫికేషన్

1974—75 సంవత్సరమునకు ఉస్మానియా యూనివర్సిటీ ఫెకల్టీ ఆఫ్ మెడిసిన్‌లో గల పోస్టు (గ్రాడ్యుయేట్ కోర్సు) లో ప్రవేశము పొందు విషయమై యీ ఆఫీసు యొక్క పైన తెలుపబడిన నెంబరు మరియు 21—8—1974 తేది గల నోటిఫికేషన్ దరిమిలా, పై కోర్సులందు ప్రవేశము పొందుటకై యీపార్టీ దరఖాస్తు చేసియున్న అభ్యర్థుల ఎనుక నిమిత్తము యీ ప్రకటన చేయబడుచూ తెలియచేయుడ నేమనగా

ఈ డిపార్టుమెంటు నందు కనీసము 5 యేండ్ల కాలము పర్తిను కలిగియుంటూ మరియు వారి ప్రవేశము పూర్తియైన పట్టు ప్రకటింపబడియు, మరియు వారి నర్సింగు క్రమబద్ధము చేయబడినట్టి యు పర్తిగునందున్న స్థానిక అభ్యర్థులకుగాను ఫెకల్టీ ఆఫ్ మెడిసిన్ నందలి పోస్టు (గ్రాడ్యుయేట్ డిగ్రీ, మరియు దిల్లీమా కోర్సులందు గల మొత్తము సీట్లలో 15% శాతాలుంచబడును.

గమనిక: పై సీట్లలో భర్తీ కాక మరి మిగిలియున్న సీట్లు స్థానికేతర అభ్యర్థులచే భర్తీ చేయబడును.

వైస్‌మన్.
పోస్టు (గ్రాడ్యుయేట్ మెడికల్ ఎడ్యుకేషన్ కమిటీ మరియు ప్రిన్సిపాల్
ఉస్మానియా మెడికల్ కాలేజి. హైదరాబాద్.

ట్రయినింగ్

మోటార్ డ్రైవింగ్, రేడియోమెకానిక్స్, స్టేషన్ మాస్టర్లు, టెలిగ్రాఫ్‌ఆపరేటర్స్ ఉద్యోగాలకు, శిక్షణ నిమిత్తం 25 పైసల స్టాంపు పంపుము.

A. P. T T College (Recognised) Tilak Road, Tirupati.

ప్రకటన

సోపరితనమా వర్ధిల్లు!

మనదేశం జనాభా అరు వందల మిలియన్లు, సోపరితనమా వర్ధిల్లు, అసమర్థుల వలనే ఆకలి ఆక్రందనలు, సోపరితనం దేశ ప్రగతికి గొడ్డలిపెట్టు. ఈ పుస్తకం చదివి సమర్థులు కండి. ఉచిత ప్రతులకు పీ.బి నెం.1588, సికిందరాబాద్—500 003.

కావలెను

శ్రీమంతు రాజా యార్లగడ్డ బదరామప్రసాద్ జూనియర్ కళాశాల, చల్లపల్లి, కృష్ణాజిల్లా.

8.10.74 లోగా కరస్పాండెంట్ గారికి అందునట్లు అర్హత గల అభ్యర్థుల (కనీసం 50 శాతం మార్కులు పొందిన మొదటి లేక రెండవ తరగతి పోస్ట్ గ్రాడ్యుయేట్సు) నుండి ఇంగ్లీషులో జూనియర్ లెక్చరర్‌గా పనిచేయుటకు దరఖాస్తులు కోరబడుచున్నవి. దరఖాస్తు సహలు కృష్ణాజిల్లా డి.ఇ.ఒ. గార్కి పంపవలెను. — కరస్పాండెంటు

కావలెను

తెలుగు ఎడిటర్ కావలెను

ఒక మంచి కాథలిక్ తెలుగు వార పత్రికను సమర్థవంతంగా నడుపుటకు గాను, అనుభవజ్ఞుడైన సంపాదకుడు కావలెను. అర్హతలు: కనీసం 5 సం. లు. జర్నలిజంలో అనుభవం, తెలుగు భాషలో ప్రవీణ్యం, జర్నలిజంలో డిప్లొమా ఉండి తీరవలెను. సరైన అభ్యర్థికి ఆకర్షణీయమైన వేతనం యివ్వగలం. అక్టోబరు 10వ తేదిలోగా దరఖాస్తులు ఈ క్రింది అడ్రసుకు పంపగలరు.

మేనేజర్, ఎ.సి.ఎస్.సి. పి.టి. నెం.1588, సికిందరాబాద్—500003,

సి.పి.డబ్ల్యుడి. హైదరాబాద్

పి. వి. సి. భద్రలోకెడ్ అల్యూమినియం కండక్టర్ యు.జి. కేబుల్ 3 కోర్ × 16 జి. మిమీ. సైజు, 1100 వోల్టు గ్రేడు, అర్థ మార్టర్‌సు సరఫరా చేయుటకు డ్యూస్టీ టెండరు సీలువేసిన కొటేషన్లను ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ (ఎలెక్ట్రికల్) సెంట్రల్ ఎలెక్ట్రికల్ డివిజన్, సెంట్రల్ పబ్లిక్ వర్క్స్ డిపార్టుమెంటు, 5—9—186, బషీర్‌బాగ్, హైదరాబాద్—500001, వారికి 7—10—74 సా. 3 గంటలకు కోరబడుచున్నవి. ఇ. ఎస్. స్పెసిఫికేషన్ ప్రతులను పుట్టుతోడ యుండవలెను. 2500 టెండర్లు సరఫరా చేయవలెను. వివరములను పై ఆఫీసులో తెలుసుకొనవచ్చును. ఇతర వివరములు 25—9—74 తేది ఇండియన్ ట్రేడ్ జర్నల్‌నందు చూడవచ్చును.

davp 635(500) 74

నూ - స్పార్టిన్

(మిక్కిలి తక్కువ ధరతో అధికమైన ఫలితము నిచ్చే హైగ్రో—న్యూట్రియంట్ కాంపౌండ్ ఫర్టిలైజర్)

ఇప్పుడు ఆంధ్రప్రదేశ్‌నందు కూడా అమ్మబడును.

ఫర్టిలైజర్స్&ఇన్‌పుట్స్ ప్రైవేట్ లి.,
ఇ—13, సౌత్ ఎక్స్‌టెన్షన్ పార్టు—I,
న్యూఢిల్లీ—110049

ఈ క్రింది వారిని తమ ప్రత్యేక సోల్ డిస్ట్రిబ్యూటర్లుగా నూ—స్పార్టిన్ ఫర్టిలైజర్లకు ఆంధ్రప్రదేశ్ స్టేట్‌నకు నియమించియున్నామని సంతోషపూర్వకముగా ప్రకటించుచున్నారు.

మెసర్స్. స్వాతి సేల్సు కార్పొరేషన్,
డోర్ నెం: 26—6—3/2, పిసయ్య వీధి,
గాంధీనగరం, విజయవాడ - 520002.

ప్రజల ఆహారంలో ప్రొటీన్‌ల లోపం: కేంద్రం ఆందోళన

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: పేదలు బహిరంగమార్కెట్లు ప్రజలు తీసుకునే ఆహారంలో ప్రొటీన్‌లు పౌష్టికత, అవసరమైనంతగా లేకుండా ఉండటంపై కేంద్రప్రభుత్వం ఆందోళన చెందుతోందని కేంద్ర వ్యవసాయ మంత్రి శ్రీ సి. సుబ్రహ్మణ్యం నేడుఅన్నారు.

అలవరం సంటర్లో "ఆధిక్యత" అంశంపై జరిగిన పండితుల సమావేశంలో శ్రీ సుబ్రహ్మణ్యం ప్రసంగిస్తూ ఆహారంలో ప్రొటీన్ లోపాన్ని సరిదిద్దటానికి అవసరాల ఉత్పత్తిని పెంచుటే మార్గమని మిత్రులు అనుకున్నారు. పప్పుధాన్యాలు అవసరమైన కనీస శక్తిని కలుగజేయటానికి అవసరం అవసరాలు వాయధాన్యాలు పుష్కలంగా పుండాలని కేంద్రమంత్రి అన్నారు.

అభివృద్ధి చెందుతున్న దేశాలలో ప్రజల ఆహారంలో అవసరమైనంత ప్రొటీన్‌లు పుండటం లేదన్న విషయం స్పష్టమే. కాగా యిట్టి దేశాలలో జపాన్, పేదవర్గాల ప్రజల ఆహారంలో యీ ప్రొటీన్‌లు మరింతగా తక్కువవుతున్నాయి. ఆహారంలో ప్రొటీన్‌లు సమృద్ధిగా పుండాలంటే కాయధాన్యాలు, అవరాలు, సూపెగింజలు, కూరగాయలు పుష్కలంగా తినాలి అని కేంద్ర మంత్రి వివరించారు.

దొంగరవాణా నిరోధ ప్రచారం: అద్వానీవ్యాఖ్య

అహ్మదాబాద్, సెప్టెంబరు 30: దొంగ రవాణాకు వ్యతిరేకంగా ప్రస్తుతం సాగుతున్న ప్రచారం "రాజకీయపు పుట్టగడ" అని జనసంఘ్ అధ్యక్షుడు ఎల్. కె. అద్వానీ అన్నారు.

శ్రీ అద్వానీ భద్రుడ పత్రికా విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ గత పదిరోజుల్లో ప్రభుత్వ చర్యలనుబట్టి దొంగ రవాణా కార్యకలాపాలు దేశంలో ఉధృతంగా సాగుతున్నట్లు స్పష్టమవుతున్నదని, ఇన్ని ఏండ్లుగా ఈ దొంగరవాణా కార్యకలాపాలు కొనసాగడానికి ఎందుకు అనుమతించబడిందో, ప్రభుత్వం సంజాయిషీ చెప్పవలసి వుందని అన్నారు.

దొంగరవాణాను అరికట్టాలని ప్రభుత్వం చిత్తశుద్ధితో పూనుకున్నట్లయితే, వీరిని పేరేపించేవారు, పోషకులు అయిన రాజకీయ నాయకుల పేర్లను బయటపెట్టాలని ఆయన సూచించారు.

ప్రపంచ ఆర్థిక సమస్యలపై చర్చకు అధినాయక సభ

— అమెరికన్ వర్గాల యత్నం

వాషింగ్టన్, సెప్టెంబరు 30: ప్రపంచ ఆర్థిక సమస్యలపై చర్చకు అంతర్జాతీయంగా వివిధ రాజ్యాధినేతలతో అధినాయక సభ ఏర్పాటుకు అమెరికా అధ్యక్షుడు ఫోర్డ్ సలహాదారులు తగు ప్రాతిపదికను రూపొందిస్తున్నట్లు వైట్ హౌస్ వర్గాలవారు నిన్న చెప్పారు.

అయితే చమురు ఉత్పత్తి దేశాలకు సంపద ప్రస్తుతం బరితే అవుతున్న రీత్యా ఏర్పడిన రాజకీయ, సాంఘిక సమస్యల దృష్ట్యా, ఈ అధినాయక సభకు సన్నాహాలు చేయడానికి కొంత కాలం పడుతుందని ఈ వర్గాలవారు అన్నారు.

పశ్చిమ జర్మనీ, బ్రిటన్, ఫ్రాన్స్, అమెరికా విదేశాంగ, ఆర్థిక శాఖల మంత్రులు ఇక్కడ ప్రస్తుతం జరుగుతున్న సమావేశములో ఏదైనా అవగాహన కుదిరితే పక్షంలో అధినాయక మహాసభ ఏర్పాటు అవకాశాలు మెరుగుపడతాయి.

ఇంధనం పొదుపు, చమురు నిల్వల పంపకం, చమురు ఉత్పత్తిదారులు, వినియోగదారుల సంయుక్త సమావేశం ఏర్పాటు అవకాశాల పరిశీలన ఇతర ఆర్థిక సమస్యలపై చర్చ జరిపే సమావేశాలలో పరిశీలించే అంశాలు.

రాజరాజేశ్వరస్వామి దేవాలయ ధర్మకర్తల నియామకం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, సెప్టెంబరు 30: కరీంనగర్ జిల్లాలోని వేములవాడలో గల శ్రీ రాజరాజేశ్వరస్వామి దేవస్థానానికి రాష్ట్ర ప్రభుత్వం ధర్మకర్తల సంఘాన్ని ఏర్పాటు చేసింది.

ధర్మకర్తల సంఘంలో 3 సంవత్సరాల పాటు ఈ క్రింది 11 మందిని నియమిస్తూ రాష్ట్ర ప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీచేసింది (1) శ్రీ సి. హెచ్. వెంకటేశ్వరరావు, (బోయిన పల్లి) (2) శ్రీ జె. సరసింగరావు (అంగళ్లపల్లి) (3) శ్రీ సి. హెచ్. భగవంతరావు (వేములవాడ సంపాలుతీసిమితి అధ్యక్షుడు) (4) శ్రీ టి. బాలరాం (పాలకుర్తి) (5) శ్రీ ఎ. రాజా రెడ్డి (మునిపల్లి) (6) శ్రీమతి జె. ఎం. లక్ష్మీదేవి (సికింద్రాబాద్) (7) శ్రీ వి. రామ మనోహర్ రావు (సికింద్రాబాద్) (8) శ్రీ వి. శ్రీనివాసరావు (వేములవాడ) (9) శ్రీ వి. ముత్తరెడ్డి (అనంతగిరి) (10) శ్రీ కొమరగిరి నారాయణ (వేములవాడ) (11) శ్రీ వి. వెంకటరెడ్డి (పిరిసిల్ల పంచాయితీ సమితి అధ్యక్షుడు)

రంగారెడ్డికి రఘురామయ్య విందు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: ఆంధ్రప్రదేశ్ ఆర్థిక మంత్రి శ్రీ పీడపల రంగారెడ్డి గౌరవార్థం కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల మంత్రి శ్రీ కొత్త రఘురామయ్య నిన్నరాత్రి విందు చేశారు.

విందులో కేంద్ర ఆంతరంగిక వ్యవహారాల మంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి, పార్లమెంటరీ కాంగ్రెస్ పార్టీ ఉపనాయకుడు శ్రీ వి. బి. రాజు, కేంద్ర పార్లమెంటరీ సహాయమంత్రి శ్రీ దొంతెహాత్తా, కేంద్ర సరఫరా ఉపమంత్రి టి. వెంకటస్వామి, ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ వీరమాచనేని వెంకటనారాయణ, రాష్ట్ర కార్మికమంత్రి శ్రీ టి. అంజయ్య, మాజీ మంత్రులు శ్రీ బి. ఎస్. మూర్తి, శ్రీ పెదగళ్ల సత్యనారాయణ శ్రీ పి. ఎ. వసీల రావు, ఆంధ్రప్రదేశ్ పార్లమెంటు సభ్యులు పాల్గొన్నారు.

నేటి ఉదయం శ్రీ రంగారెడ్డి, రాష్ట్ర పతి శ్రీ అహ్మద్‌ను, కాంగ్రెసు అధ్యక్షుడు డా. శర్మను కలుసుకున్నారు.

టోక్యోకు మాజీ మంత్రి ప్రసాదరావు ప్రయాణం

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: టోక్యోలో జరిగే అంతర్జాతీయ పార్లమెంటరీ సమావేశంలో పాల్గొనటానికి లోక్‌సభ సభాపతి నాయకత్వాన నేర్పే భారత్ ప్రతినిధి వర్గంలో సభ్యుడిగా మాజీమంత్రి శ్రీ పి.పి.ప్రసాదరావు నేటి ఉదయం ఢిల్లీ నుండి టోక్యోకు విమానంలో బయలుదేరి వెళ్లారు.

నల్గొండలోని బాల భవనం వ్యవహారం

("ఆంధ్రపత్రిక" ప్రతినిధి)

హైదరాబాద్, సెప్టెంబరు 30: నల్గొండలోని బాలభవనాన్ని జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీ పి. రాజరత్నారావు స్వాధీనం చేసుకోకుండా శ్రీ డి. నారాయణరెడ్డి, శ్రీ చకిలం శ్రీనివాసరావు (కాంగ్రెస్ శాసన సభ్యుడు) స్థానిక సబ్రిజిస్ట్రేట్ న్యాయమూర్తి నుంచి మొన్న ఇంజక్షన్ ఉత్తర్వు పొందారు.

ఈ భవనం పూర్వ ఆంధ్ర మహాసభ ఏర్పాటు చేసిన ట్రస్టు అధ్వర్యంలో నడుస్తోంది. ఇందులో ఒక భాగంలో జూనియర్ కళాశాల వున్నది. మరో భాగంలో రెండు గదులను శ్రీ శ్రీనివాసరావు (ఎం. ఎల్. ఏ.) బాడుగకు తీసుకొని నివాసం వుంటున్నారు. శ్రీ రాజరత్నరావు (ఎం. ఎల్. ఏ.) జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడుగా ఇటీవల ని యమించబడ్డారు. ఈ భవనంలో జిల్లా కాంగ్రెస్ కార్యాలయం ఏర్పాటు చేసేందుకు ప్రయత్నిస్తున్నారని భవనం జిల్లా కాంగ్రెస్‌వారి ఆస్తి అని వాదించబడుతోంది.

—:o:—

కేసరపల్లి హత్య కేసు: ముగ్గురు ముద్దాయిల అరెస్టు

విజయవాడ, సెప్టెంబరు 30: కేసరపల్లి మునలమ్మ హత్యకేసులో ముగ్గురు ముద్దాయిలను అరెస్టుచేశామని పోలీసు డివ్యూటీ సూపరింటెండెంట్ శ్రీ ఆర్. సీతారామారావు (రూరల్) నేడు పత్రికా విలేకరులకు చెప్పారు.

దొంగతనం చేయడానికి నేరస్తులు గుడి పూడి అన్నమ్మ ఇంట ప్రవేశించారని 84 సంవత్సరాల వయస్సుగల ఆ వృద్ధురాలు కేక లిడగా వారు ఆమెను గొంతు నులిమి చంపినట్లు శ్రీ సీతారామారావు వివరించారు. రు. 800 విలువగల వస్త్రాలు, పాత్ర సామగ్రి ఎత్తుకుపోయారన్నారు.

నాలుగవ ముద్దాయి కరారీలో ఉన్నాడని త్వరలో గాలింపు జరుగుతోందని అన్నారు.

—:o:—

న్యూఢిల్లీ, సెప్టెంబరు 30: భారత ఇంజనీరింగ్ వాణిజ్య ప్రదర్శనం వచ్చే ఫిబ్రవరిలో ఇక్కడ ఏర్పాటు చేస్తారు. ఫిబ్రవరి 10 నుంచి మూడు వారాలు ఇది జరుగుతుంది.

రాష్ట్రాలకు స్వపరిపాలన: కరుణానిధి పునరుద్ఘాటన

మద్రాసు, సెప్టెంబరు 30: రాష్ట్రాలకు స్వపరిపాలనాధికారాలు ఇవ్వడానికి అనువుగా రాజ్యాంగాన్ని సవరించడంలో ఆలస్యం వల్ల దేశ సమైక్యతకు భంగం కలిగే ప్రమాదం ఏర్పడుతుందని తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ కరుణానిధి నేడిచ్చిన ప్రకటన బహిరంగసభలో ఉపన్యసిస్తూ చెప్పారు.

రాష్ట్రాలకు బలపరచడం, వాటి సత్వరాభివృద్ధిని కోరుతూనే డి. ఎం.కె. రాష్ట్రం స్వపరిపాలనాధికారాలను కోరుతున్నదని ఆయన నొక్కి వక్కాణించారు. ఈ మధ్యను సీక్కింకు ఇచ్చిన ప్రత్యేక సౌకర్యాల వల్ల ఇతర రాష్ట్రాలనుంచి కూడా అలాంటి మనవులు రావాలన్న వాదనకు నానాటికి బలం చేకూరగలదన్నారు. ఇతర రాష్ట్రాలనుంచి ఇందుకు ఆందోళన రాలేదంటే అవి హక్కు అధికారాలను కోరడం లేదన్న అర్థం చెప్పుకోరాదని కూడా ఆయన హెచ్చరించారు.

కోయంబత్తూరు, కొచ్చిన్‌లో దొంగ రవాణాదార్ల అరెస్టు

మద్రాసు, సెప్టెంబరు 30: కోయంబత్తూరులో నిన్న సాయంత్రం దొంగ రవాణాదారుగా పేరుబడిన ఆర్. మిలనాథన్‌ను పోలీసులు అరెస్టు చేశారు. ఇతడితో కలిపి అంతరంగిక భద్రతా చట్టం క్రింద తమిళనాడులో యింతవరకు 24 మందిని అరెస్టు చేశారు.

కొచ్చిన్‌లో నిన్న సాయంత్రం దొంగ రవాణాదారుగా పేరుబడ్డ వి.ఎ. మోహన్‌ను అరెస్టు చేశారు. 65 వేల తులాల బంగారాన్ని అతడు అక్రమంగా రవాణా చేసినట్లు అతడిపై ఆరోపణలున్నాయి.

A-1 JOY

అతిసారమునకు

శ్రీలక్ష్మి కాప్సుల్సు, మహాసుదర్శన మాత్రలు, పంచలవణ భస్మము, శ్రీనివాస కాప్సుల్సు } స్త్రీల బాధలకు, అదుర్దాలకు నరియైన నివారణ.

పురుషులకు మరి సంతోషమూ నివ్వును.

టేలర్ కేప్సుల్సు (పటికలింగ సిందూరం)

మెడికల్ స్టోర్సు లభించుటలో లభించును. స్టాకిస్టులకు కావలెను.

LEVI SIDDHA PHARMACY
91, Kalathiappa Mucali Street, Vepery, Madras - 7.

స్టాకిస్టులు: ఆ. మల్లికార్జున సిద్ధ మెడికల్ స్టోర్సు, కాకినాడ.
రాజా మెడికల్ స్టోర్సు, విజయనగరం. (A.P.)

1-10-1974 నుండి
వ్యవసాయదారులకు
విజయ్ ఎరువుల
ధరవరలు
(పన్నులతోసహా)

	ఆంధ్ర ప్రదేశ్‌లో రు. పై.
విజయ్ 17-17-17 టన్నుకు	2585.01
విజయ్ 14-28-14 "	2941.16

VIJAY MADRAS FERTILISERS
మద్రాస్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్
మణలి, మద్రాసు-600 068

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్.

సూపరింటెండింగ్ ఇంజినీర్ వారి ఆఫీసు

స్పెషల్ సర్కిల్ (వరదలు) ఎం. సి. హెచ్; సర్దార్‌మహల్, 'చార్‌మినార్' సమీపంలో, హైదరాబాద్—500002. (ఆం. ప్ర)

టెండరు నోటీసు

No. 1/HU DCO/74—75/Flood circle/MCH

ఈ క్రింద తెలియపరచిన పనికి ఎల్.ఎస్. కాంట్రాక్టు పద్ధతిపై సీలువేసిన టెండర్లను దేశవ్యాప్తంగా ప్రఖ్యాతి చెందిన ఫరములనుండి, పి.డబ్ల్యు.డి., పబ్లిక్ హెల్త్ ఇంజనీరింగ్ శాఖలకు చెందిన "ఏ" తరగతి కంట్రాక్టర్



INSIST ON artee MARKED QUALITY PRODUCTS

* డిడిటి 50% డబ్ల్యుపిపి & 25% ఇసి
* లిండేన్ 50% డబ్ల్యుపిపి
* ఎండ్రిన్ 20% ఇసి
* థయోడాన్ 35% (ఎండోసల్ఫాన్)
* కాప్టాఫ్ 50% డబ్ల్యుపిపి
* ఆల్డ్రిన్ 30% ఇసి వగైరా

ఆంధ్రప్రదేశ్ సోల్ డిస్ట్రిబ్యూటర్స్:
ఢిల్లీ పెస్టిసైడ్ ట్రేడర్స్
278, క్లాత్ మార్కెట్, ఆజాద్ మార్కెట్, ఢిల్లీ-6

స్టాకిస్టు
ఎనుకా ప్రైవేట్ లిమిటెడ్
14-4-334, బేగంబజార్, గోషామహల్
సికింద్రాబాద్, హైదరాబాద్-500012.

దక్షిణ మధ్య రైల్వే

తేది 1-10-1974 నుండి రైళ్ల రాకపోకల వేళలలో సాధారణ మార్పులు

తేది 1.10.1974 ఈ రైల్వే టైమ్ టేబుల్‌లో సాధారణ మార్పులు ఉండగలవు. అందులో కొన్ని ముఖ్య అంశములు ఈ క్రింద యివ్వబడినవి.

I నెం. 5/6. కృష్ణా ఎక్స్‌ప్రెస్‌ను సికింద్రాబాద్—విజయవాడ మధ్య ప్రతి రోజూ నడిపేందుకు గాను 2.10.74 నుండి ప్రవేశపెట్టబడుతున్నది. దీనిలో నెం. 31/32 బొంబాయి—సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌లో కనెక్షను కొరకు సౌకర్యము ఏర్పడగలదు. ఈ ఎక్స్‌ప్రెస్‌లు డీజెల్ ఇంజన్ ద్వారా నడుపబడును

II తేది 1.10.1974 నుండి జయంతి జనతా ఎక్స్‌ప్రెస్ వారమునకు మూడు పర్యాయములు నడుపబడును. ప్రస్తుతం పెండిన అదనపు ట్రిప్పు మంగళూరు/కొచ్చిల నుండి మంగళవారములలో బయలుదేరి గూడూరు మార్గములో బుధవారము ప్రయాణం చేయును. న్యూఢిల్లీ నుండి గురువారములలో బయలుదేరి బల్లార్షా శుక్రవారంనాడు విజయవాడ, గూడూరు మార్గంలో శనివారములలో ప్రయాణము చేయును.

III నెం. 338. విజయవాడ—సికింద్రాబాద్ పాసింజరును హైదరాబాద్ వరకు పొడిగించడమైనది.

IV నెం. 425/426 నర్సాపూర్ — వాల్తేరు మరియు నెం. 495/496. గుంటూరు—నర్సాపూర్ పాసింజర్‌లలో పార్టీ యుర్ త్రిటైర్ స్లీపర్ కోచిలు ఏర్పాటుచేయబడును

V ఇంతవరకు గుంటూరు—గుంతకల్ మధ్య ఎక్స్‌ప్రెస్‌గా నడుస్తున్న నెం. 221—222 గుంటూరు—హుబ్లి, పాసింజర్లు పూర్తి ప్రయాణము పాసింజరు రైళ్ళుగా కొనసాగింపబడును.

VI హుబ్లి వైపు ప్రయాణీకుల సౌకర్యము కొరకు నెం. 303/304 కొల్హాపూర్ బొంబాయి మహాలక్ష్మి ఎక్స్‌ప్రెస్‌లో 1 మొదటి తరగతి, ఒక 3 టైర్ స్లీపర్ (2 వ తరగతి) ఒక 2వ తరగతి జనరల్ బోగీ, ఒక రెండవ తరగతి బోగీ లగేజి అండ్ బ్రేక్ వ్యాన్లలో జాబితా చేర్చబడును.

VII రైళ్ళు హాల్టులను రద్దు చేసినవి / ప్రవేశపెట్టబడినవి.

(1) ఆర్‌కె 18. కాకినాడ—భీమవరం పాసింజరు బంభద్రపురంలో ఆగును.
(2) నెం. 543/544 నాటి—మూండ్ పార్సిల్ పాసింజర్లు సావర్తి మరియు తలాటి వద్ద ఆగును.
(3) నెం. 544 నాటి—మూండ్ పార్సిల్ పాసింజర్లు వాకిడ్, దామలాస్, పాకర్ట్, కట్రూస్, మూల్కాస్, బోరిబియల్ వద్ద ఆగును. దరిమిలా నెం. 330—రాయచూర్—పూనే పాసింజర్లు ఈ స్టేషన్ వద్ద స్టాపింగ్స్ రద్దు చేయబడినవి.

VIII దాదాపు 36 రైళ్ళ వేగమును 5 నిముషములనుండి 75 నిముషముల వరకు పెంచబడినవి. అందులో కొన్ని ముఖ్యమైనవి క్రింద ఇవ్వబడినవి.

(1) నెం. 53—మద్రాసు—హైదరాబాద్ ఎక్స్‌ప్రెస్— 30 నిముషములు
(2) నెం. 17 మద్రాసు—ఢిల్లీ జనతా ఎక్స్‌ప్రెస్ 60 నిముషములు
(3) నెం. 74 కాకినాడ—తిరుపతి పాసింజరు 75 నిముషములు
(4) నెం. 32 సికింద్రాబాద్—బొంబాయి ఎక్స్‌ప్రెస్ 20 నిముషములు
(5) నెం. 21 హైదరాబాద్— న్యూఢిల్లీ ఎక్స్‌ప్రెస్ 25 నిముషములు
(6) నెం. 47 పూరి—సికింద్రాబాద్ పాసింజరు 30 నిముషములు

దక్షిణ మధ్య రైల్వే టైమ్‌టేబుల్ నెం 14 లోనూ. ఆల్ ఇండియా ఇంగ్లీషు టైమ్‌టేబుల్‌లోనూ సవరణలు

పేజి V & VII (h & i)

త్రూ కోచి సర్వీసు మద్రాసు—వారణాసి మధ్య ఈ క్రింది విధంగా నడుపబడును.

(ఎ) మద్రాసు—వారణాసి నెం. 51/21/27/48 అండ్ 47/28/22/52 ఎక్స్‌ప్రెస్‌లలో ఇటార్సి—అలహాబాదు మార్గములో నడుపబడును.

(i) బై కంపోజిట్ I&II (బై. పిక్లీ) మదరాసు నుండి మంగళవారము, శనివారములలోనూ, వారణాసి నుండి ఆదివారం, బుధవారములలో

(ii) 2వతరగతి పార్టియుల్ 3 టైర్ స్లీపర్ (పిక్లీ) మద్రాసు నుండి సోమవారం నాడు,వారణాసినుండి గురువారములలోనూ నడుపబడును.

(బి) మదరాసు—వారణాసి (నెం. 15/27/48 & 47/28/16 ఎక్స్‌ప్రెస్‌లతో) ఇటార్సి—అలహాబాదు మార్గములో

2వ తరగతి 3 టైర్ స్లీపర్ కోచి (వారమునకు 3 సార్లు) మద్రాసునుండి ఆదివారం, బుధవారం, గురువారములలోనూ, వారణాసి నుండి గురువారం, శుక్రవారము, శనివారములలోనూ నడుపబడును.

పేజి V&VI (i) (g) మద్రాసు—లర్సీ త్రూ కోచి సర్వీసు.

(బై పిక్లీ) బై కంపోజిట్ I&II మద్రాసు నుండి సోమవారం, శుక్రవారములలోను లర్సీ నుండి మంగళవారం, శుక్రవారంలలోనూ నెం. 51/21/105 106/22/54 లలో రూర్కీ, రాయపూర్ మార్గంలో నడుపబడును.

సెకెండ్ కోచి సర్వీస్ (బ్రాడ్ గేజ్) పేజి VI

నెం. 304/303 లలో ఈ క్రింది స్లీప్—కోచిలు నడుపబడును.
కొల్హాపూరు—బొంబాయి మహాలక్ష్మి ఎక్స్‌ప్రెస్లు

ఒక 2వ తరగతి లగేజి అండ్ బ్రేక్ వాను కొల్హాపూర్—మీరజ—కొల్హాపూరు మధ్య నడుపబడును.

ఒక మొదటి తరగతి, ఒక II — 3 టైర్ స్లీపరు, ఒక రెండవ తరగతి, ఒక రెండవ తరగతి లగేజి మరియు బ్రేక్ వాన్ మీరజ—బొంబాయి—మీరజల మధ్య నడపబడును.

పేజి VII :— హుబ్లి—బీదర్ నెం. 202ఎ కెదురుగా ఒక 2వ తరగతి అదియు హుబ్లి—మీరజ నెం. 201 ఎ కెదురుగా ఒక I&II బ్రేక్ కోచి నడుపబడు అని చదువుకొనవలెను.

పేజీలు 5, 6, 7 : నెం. 5/6 విజయవాడ—సికింద్రాబాద్ ఎక్స్‌ప్రెస్‌లకు "కృష్ణా ఎక్స్‌ప్రెస్" అని పేరు పెట్టినట్లు, గమనించగలరు. 2.10.74 నుండి రైళ్ళు గాకుండా క్రొత్త లోజ్ నడుపుటకు గమనించగలరు.

పేజి 7 టేబుల్ 7 : 339, 343, 344, 340 పసింజర్ ప్రయాణ వేళలు ఈ క్రింది విధంగా చదువుకొనవలెను.

క్రిందికి చదువుము			స్టేషను			పైకి చదువుము
339	343			344		340
5.35	6.15	పోక	త్రోదాపలం జం.	రాక	9.05	9.55
547	6.27	పోక	పోవారం	పోక	8.36	9.34
6.00	6.43	పోక	బాలబల్లి	పోక	8.09	9.20
—	7.10	రాక	సింగరేణి కాలనీ	పోక	7.40	—
6.19	—	పోక	చిమల్‌పహాడ్	పోక		8.54
6.33		పోక	తుమ్మలపూడి	పోక		8.38
6.51		పోక	జేతంపూడి	పోక		8.24
7.20		రాక	భద్రాచలం రోడ్	పోక		8.10

చీఫ్ ఆపరేటింగ్ సూపరింటెండెంట్,
దక్షిణ మధ్య రైల్వే, సికింద్రాబాద్

pub 219 / 74—75

ప్రకటన

అగ్రో కెమికల్స్ తయారుచేయుటకు గుంటూరు – అనంతపురములలో ఒక పల్వరైజింగ్ యూనిట్ అమ్మకమునకు గాని లేక దీర్ఘకాలపు లీజునకు గాని కావలెను. పూర్తి వివరములతో షరతులు, నిబంధనలు తెలియపర్చుతూ బాక్సు నెం 3449
C/O ఆంధ్రపత్రిక విజయవాడ-520003కు వ్రాయండి

YVD కొబ్బరినూనె

వి.వి.డి. కొబ్బరి నూనె, శిరోజములకు తగినది, చక్కగా, అందంగా పెరగడానికి సహాయపడుతుంది. మీ జుట్టు పట్టుగా, తళుకుతో నల్లగా నిగనిగలాడుతూ, మనుషులు ఆకర్షణీయంగా చేస్తుంది. (పరిశోధన వి.వి.డి. కొబ్బరి నూనెను వాడండి. అన్ని స్టోర్సులు ఆగెన్సీలు కలవు.
వి.వి. ధనుష్కోటి నాడార్ అండ్ సన్స్
61, సూరి నాథ్ స్ట్రీట్, మద్రాస్-600001

కొబ్బరినీరు పునాదిగా నమ్మకం అన్నదానమంతా అన్నట్టు

ఇంటింటికథ

తప్పక చూడండి!

డబ్బు వున్నప్పుడు
అత్తగారు దైవసమానురాలు!
డబ్బు లేనప్పుడు
అత్తగారు దాపరికంలేని మనిషి!
ఇలాంటి కొడళ్ళవల్ల
అత్తగార్లు పడే
అవస్థలు
ఎలావుంటాయి?

కూర్పు, దర్శకత్వం
కె. సత్యం
నిర్మాత
కాకర్ల సుబ్బారావు

SARADA

అంబిక-జయశ్రీ శైలజ-వెంకట్ ఫిలిమ్స్ తాడేపల్లి-జయలక్ష్మి

నేడు
జీతాల రోజు
మీ ఇన్సూరెన్స్
ప్రీమియమ్
చెల్లించారా?
5
మీ పాలసీని
అమలులో
ఉంచుకోండి మీ కుటుంబాన్ని
ఆదుకోండి మీ తదనంతర
కర్తవ్యం

నటరత్న శ్రీకళానిలయం బ్యానరుపై
నవీన శ్రీ ప్రొడక్షన్స్
నిత్యసుమంగళి
నిర్మాత-దర్శకుడు
బియన్.ఆర్
జనం
యక్షిణీ రాజేశ్వరరావు
4-10-74
మ్యాట్నీతో
2గం. 15.45 సెకండ్లకు ప్రారంభం



వికోడా
వెల
25
పైసలకు
3

అక్టోబరు 1, 1974 నుంచి
కుటుంబ నియంత్రణ
విభాగం
భారత ప్రభుత్వం.
diavp 74/24

మీరు దేని కోసం ఎదురు చూస్తున్నారు?
–రూపాయి విలువ 20 పైసలకు తగ్గిపోడానికా?

ఎంతటి నిరాశలోనైనా ఒక ఆశాకిరణం కనిపించక పోదు. రూపాయి విలువ నానాటికి తగ్గిపోతూ ఉండటం గమనిస్తే, అందులో కనీసం వొకరకమైన తృప్తి మీకు కలుగుతుంది. రూపాయి విలువ వంద పైసలనుంచి, గత పన్నెండేళ్ల కాలంలో 30 పైసలకు తగ్గి పోయింది. మరో మూడు నాలుగేళ్లు గడిచాక, దాని విలువ ఎలా ఉండబోతుందో చెప్పలేం. దీన్ని బట్టి తేలేదేమంటే, మీరిప్పుడు ఒకే మొత్తంగా డబ్బు సమకూర్చుకో గలిగినట్టయితే, మీరు తల పెట్టే ఏ ఉత్పత్తిదాయకమైన పెట్టుబడిలోనైనా, దాని విలువ ఉత్తమంగా ఉంటుంది. కాబట్టి, 'మార్గదర్శి'లో సభ్యులు కావటానికి, ఇంతకన్న మంచి తరుణం మరొకటి లేదు. ఎందుకంటె మార్గదర్శిలో మీరు ఒకే మొత్తంలో డబ్బు సులభంగా సమకూర్చుకోగలరు - లేదా, నిర్ణీతగడువులకు పొదుపు చేసుకోగలరు - ఎలాగైనా, ఆకర్షవంతమైన డివిడెండ్లు తథ్యంగా లభిస్తాయి.

డబ్బుకోసమేనా మీ చింత? మార్గదర్శి ఉన్నది మీ చెంత!
మార్గదర్శి
చిట్ ఫండ్ ప్రైవేట్ లిమిటెడ్
బ్రాంచీలు : హైదరాబాద్ (అబిడ్ సెంటర్; లక్డీకా-పూల్) సికింద్రాబాద్, విజయవాడ, విశాఖపట్నం, రాజమండ్రి, కాకినాడ, గుంటూరు, కర్నూలు, వరంగల్



శివాజీ ఫిలిం డిస్ట్రిబ్యూటర్స్
(నెల్లూరు)
సినీ పరిశ్రమలో ప్రత్యేక సందర్భమున
మా హృదయపూర్వక శుభాకాంక్షలు!
శ్రీ లక్ష్మీ ఫిల్మ్ డిస్ట్రిబ్యూటర్స్
విజయవాడ. విజయవాడ.3

నెల్లూరు : విజయలక్ష్మీటాకీస్ : ఆకాశరామన్న
గూడూరు : S.R.A.టాకీస్ : ఆకాశదేవుడున్న
నాయుడుపేట : శ్రీతిరుమలబిక్చర్స్‌ప్రైవేట్ : తోటలోపల్లెలో
సూళ్ళూరుపేట : కనకదుర్గామహాల్ : పిచ్చిపుల్లయ్య
కందుకూరు : శ్రీవెంకటేశ్వరటాకీస్ : జగత్‌కిలాడీలు
పడుగుపాడు : సుందరమహాల్ : పాండురంగమహాత్మ్యం
కోట : రామరాజ్ : బందిపోటుభీమన్న
బుచ్చిరెడ్డిపాలెం : మనోహరమహాల్ : పిచ్చిపుల్లయ్య
అల్లూరు : విజయమహాల్ : జీవితచక్రం
విడవలూరు : జనార్దనమహాల్ : సీతారామకళ్యాణం
కనిగిరి : శ్రీనివాసమహాల్ : సీతారామకళ్యాణం
ఆత్మకూరు : శ్రీవెంకటేశ్వరవిక్చరుటాకీస్ : జీవితచక్రం
ముత్తుకూరు : బాలాజీటాకీస్ : విజయరాముడు
పొదలకూరు : జమునాటాకీస్ : విజయరాముడు
బోగోలు : సాబిర్ టాకీస్ : పెద్దలుమారాలి
సింగరాయకొండ : విజయలక్ష్మీటాకీస్ : రాజమకుటం
పెదపట్టపుపాలెం : గౌతమ్‌టాకీస్ : భలేమోసగాడు
బాగలి : వెంకటేశ్వరటూరింగ్ : లక్ష్మీకటాక్షం
రావూరు : వెంకటేశ్వరటూరింగ్ : విజయరాముడు
ఇందుకూరుపేట : వెంకటేశ్వరటూరింగ్ : జయభేరి
నర్సాపురం : భారత్‌టూరింగ్ : సుతిబొట్టుకాకి
మచిలీపట్నం : విజయటూరింగ్ : జీవితచక్రం
సంగం : శ్రీరామటూరింగ్ : పెత్తందార్లు
చెన్నూరు : పంచరత్నటూరింగ్ : విజయరాముడు
పూడూరు : రామకృష్ణటూరింగ్ : విజయరాముడు
వాకాడు : విజయటూరింగ్ : శ్రీకృష్ణావతారం
గుడ్లూరు : నవరంగ్‌టూరింగ్ : విజయరాముడు
బ్రహ్మదేవి : శ్రీదేవిటూరింగ్ : కలిపాత్రుడు అదృష్టవంతుడు
దారవారిసత్రం : మోహనటూరింగ్ : కలిపాత్రుడు అదృష్టవంతుడు
కొండేపి : పద్మటూరింగ్ : పాండురంగమహాత్మ్యం
వెంకటగిరి : జ్యోతిమహాల్ : పిచ్చిపుల్లయ్య
తోటపల్లిగూడూరు : వెంకటేశ్వరటూరింగ్ : విల్లా విడుగాడు
వింజమూరు : విజయలక్ష్మి : ఉపాయంలో అపాయం
పులవపాడు : నవరంగ్‌మహాల్ : శ్రీకృష్ణావతారం
వాకాడు : వెంకటేశ్వరటూరింగ్ : సుతిబొట్టుకాకి
దర్శి : వెంకటేశ్వరటూరింగ్ : జీవితచక్రం
పాదిలి : వెంకటేశ్వరపిక్చర్స్‌ప్రైవేట్ : తిండిపోతు రాముడు
SUVARNA

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radha krishna, Vijayawada.
Phones: 75667 & 75226.